అశ్వవాహనంపై స్వామి విహారం

యశోద కృష్ణుడిగా శ్రీవారి దర్శనం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆశ్వయుజమాస తిరుకల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం చక్రవారి-అవభృథోత్సవం భక్తులకు కనుల పండువైంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని, శ్రీచక్ర పెరుమాళ్లను సింహాసనంపై ఉంచి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందనోదకం, సుగంధ ద్రవ్యాల జలంతో శ్రీచక్రపెరుమాళ్లను అభిషేకించారు. స్వామి, అమ్మవార్లను అలంకరించి హారతులిచ్చారు. అభిషేక జలాలను భక్తుల శిరస్సులపై చల్లారు. రాత్రికి పూర్ణాహుతి, మౌనబలి, ధ్వజావరోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారు యశోద కృష్ణ అలంకారంలో దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భాగంగా అశ్వవాహనంపై విహరించారు. ★ కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం. రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణ, పుష్పయాగోత్సవం ఉంటాయి.



హారతి ఇస్తున్న అర్చకులు



దొరికేసినా.. దొరలే..

అక్రమార్కులపై చర్యలు శూన్యం

పౌర సరఫరాల శాఖలో వింత పోకడ

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

వ్యవస్థ, శాఖ ఏదైనా అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహజం. పౌరసరఫరాల శాఖలో మాత్రం దీనికి విరుద్ధమైన పరిస్థితి నెలకొంది. పేదల బియ్యం పక్కదారి పట్టించడం, అక్రమంగా రేషన్ సరకులను నిల్వచేసిన వ్యవహారాల్లో విజిలెన్స్ దాడుల్లో, జిల్లా అధికారుల తనిఖీల్లో పట్టుబడిన వారు సైతం యథేచ్ఛగా వారి దందాలు కొనసాగిస్తుండమే దీనికి నిదర్శనం. దీని వెనుక కొందరు అధికారుల పాత్ర ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.



విజిలెన్స్ దాడుల్లో స్వాధీనం చేసుకున్న బియ్యం, ఇతర సరకులు (పాత చిత్రం)

☛ గత నెల 10న సంయుక్త కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి భీమవరం మండలం రాయలంలో క్షేత్ర పరిశీలనకు వెళ్లగా పంచదార సరఫరా చేయడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే తనిఖీలు చేసేందుకు జేసీ సంబంధిత దుకాణానికి వెళ్లారు. అప్పటికే వంద ప్యాకెట్లు ఉన్న పంచదార బస్తాను అక్కడి నుంచి తరలించే యత్నం చేస్తుండగా పట్టుకున్నారు. ఇప్పటికీ సదరు డీలరు ఆ దుకాణంలో ఉంటున్నారు.

వారిదే హవా..

☛ గతంలో భీమవరంలో ఓ అధికారి కొందరు డీలర్లు, ఎండీయూ వాహనదారులతో కుమ్మక్కై నంబర్లు ప్లేట్లు లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ కొన్ని వాహనాలను తిప్పుతూ మొత్తానికి సొమ్ము వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై అప్పటి ఆర్డీవో విచారణ జరిపి సంబంధిత మండల అధికారిని బదిలీ చేశారు. కానీ ఇప్పటికీ ఏదో ఒక రూపంలో భీమవరం పరిసర ప్రాంతాల్లో అతడి హవా కొనసాగుతున్నట్లు తర్వాత జరిగిన దాడుల్లో బయటపడింది.

☛ భీమవరం ఒకటో పట్టణ పరిధిలో ఓ డీలర్‌ది బియ్యం అక్రమ రవాణాలో అందెవేసిన చేయి. ఎన్నిసార్లు పట్టుబడినా మళ్లీ తన దందాను కొనసాగించడం అతడికే చెల్లింది. గత నెల 19న విజిలెన్స్ అధికారులు దాడులు జరిపి అతడి దుకాణంలో వందల కిలోల బియ్యం, పంచదార, గోధుమపిండి నిల్వలు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో పాటు పట్టణంలో మరో రెండు దుకాణాలను సీజ్ చేశారు. ఈ దుకాణాలకు ఇతర డీలర్లను ఇన్‌ఛార్జిలుగా నియమిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కానీ పాతవారి కనుసన్నల్లోనే ఈ దుకాణాలు నడుస్తుండటం గమనార్హం.

చర్యలు తీసుకుంటాం

పీడీఎస్ బియ్యం, రేషన్ సరకుల అక్రమరవాణా, నిల్వలపై మాకు అందిన సమాచారం ఆధారంగా తరచూ తనిఖీలు చేసి బాధ్యులపై కేసులు పెడుతున్నాం. ఇటీవల సీజ్ చేసిన దుకాణాలను పాతవారే నిర్వహిస్తుండటంపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటాం.

- సరోజ, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారిణి

సందడంతా మాదే!





నిట్ తాడేపల్లిగూడెం ప్రాంగణంలో నిర్వహించిన టెక్రియా 2కే24 ముగింపు వేడుకల్లో శనివారం ఆటపాటలతో విద్యార్థుల సందడి ఇది.
- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం

16లో

నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు: ఐజీ

14లో

ఆధార్ నవీకరణకు మరో అవకాశం

22 నుంచి ప్రత్యేక శిబిరాలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆధార్ నవీకరణకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి వై.దోసిరెడ్డి తెలిపారు. ఆధార్ పొంది పదేళ్లు పూర్తయిన వారు, చిరునామా, ఇతర వివరాల్లో మార్పులు అవసరమైన వారు తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు.

జిల్లాలో ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాల్లో 88 శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలు, సచివాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో నమోదు చేసుకున్నవారు తగిన ధ్రువ పత్రాలు సమర్పించకపోవడం, ఇతర కారణాలతో దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. ఇలాంటి వారంతా ఇప్పుడు నిర్ణీత పత్రాలు అందజేసి నవీకరణ చేయించుకోవచ్చు. గతంలో ఆధార్ పొంది అయిదేళ్లు నిండిన పిల్లల వేలిముద్రలు నమోదు చేస్తారు. ఆధార్ తీసుకుని పదేళ్లు దాటిన వారు కూడా వేలిముద్రలు, కనుపాపలు నవీకరించుకోవాలి. ఈ శిబిరాల్లో కొత్తగా ఆధార్ నమోదు, వేలిముద్రల నవీకరణ, చిరునామాలు, చరవాణి సంఖ్య మార్పు, దోషాలను సరిచేసుకునే అవకాశం ఉంది. ఈ శిబిరాలను ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లు పర్యవేక్షిస్తారు. వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వై. దోసిరెడ్డి కోరారు.



దరఖాస్తులు పూర్తిస్తున్న సచివాలయ సిబ్బంది (పాత చిత్రం)

శవాలకు కాళ్లొచ్చాయ్

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో దందా

మృతదేహాల అపహరణలో కీలక సూత్రధారులెవరు?



ఆ మధ్య విడుదలైన ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ సినిమాలో లాగా ఇక్కడ శవాలను మాయం చేస్తున్నారు. వైద్య కళాశాలలకు గుట్టుగా అమ్మి లక్షలకు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలోనే దందా మొదలవుతుంది. మార్చురీ గేట్లు తెరుచుకుంటాయి. శవాలను అంబులెన్స్‌లో ఎక్కించి ఎవరికంటా పడకుండా తరలించేస్తున్నారు.. ఏలూరు సర్వజన ఆసుపత్రి శవాగారంలో పరిస్థితి ఇదీ.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

ఈ నెల 8 రాత్రి శవాగారం వద్ద పనిచేస్తున్న ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చడీచప్పుడు కాకుండా అంబులెన్సులో శవాగారంలోని మృతదేహాన్ని బయటకు పంపించటంతో విషయం వెలుగుచూసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కేంద్రం ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురీకి నెలకు 30 నుంచి 40 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తీసుకొస్తుంటారు. రోడ్డు ప్రమాదాల్లో మృతులు, ఆత్మహత్యలు, విపత్తుల్లో మృతులు ఇలా అనేకం వస్తుంటాయి. వీటికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు, బంధువులకు అప్పగిస్తుంటారు. ఈ క్రమంలో అనాథ, ఎవరూ గుర్తుపట్టని శవాలు మాత్రం మార్చురీలో ఉండిపోతాయి. కొద్ది రోజులు చూశాక ఎవరూ రాకపోతే పోలీసులు, మున్సిపల్ సిబ్బంది వాటికి దహన సంస్కారాలు చేస్తారు. వీటన్నిటికీ లెక్కలు పక్కాగా ఉంటాయి. సరిగా పట్టించుకోకపోతే పక్కదారి పడతాయి.

చెన్నైకు తరలించేస్తున్నారు.. ఏలూరు సర్వజన ఆసుపత్రిలోని కొన్ని మృతదేహాలను గుట్టుగా చెన్నై, ఇతర రాష్ట్రాలకు తరలించేస్తున్నారని తెలిసింది. ఈ నెల 8 రాత్రి మార్చురీ నుంచి బయటకు వెళ్లిన మృతదేహం కూడా అక్కడికే పంపించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. గత ఏడాది కాలంలో ఎనిమిదిపైగా ఇలా దాటించారని ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నై వెళ్లాలంటే అంబులెన్సుకే రూ.40 వేలు కిరాయి ఉంటుంది. ఈ లెక్కన ఒక్కో శవాన్ని రూ.లక్ష.. అంతకంటే ఎక్కువ ధరకు చెన్నైలోని ఓ మెడికల్ కళాశాలకు చేరవేస్తున్నారని తెలిసింది. ఈ వ్యవహారంలో మొన్న పట్టుబడిన మార్చురీ సిబ్బందితోపాటు అక్కడ పని చేస్తున్న ఒకరిద్దరికి సంబంధం ఉండే అవకాశాలు ఉన్నాయి. దీని వెనుక వైద్య కళాశాలకు సంబంధించి ఓ విభాగంలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న ఒకరి పాత్ర కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

లోతుగా విచారణకు రంగం సిద్ధం..

మృతదేహాల మాయం నేపథ్యంలో వైద్యాధికారులు లోతుగా విచారణ చేపట్టనున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు సుధాకర్ అన్ని విషయాలపై ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకు మార్చురీ వద్ద ఉన్న రికార్డులను పరిశీలిస్తున్నారు. శ్మశానవాటిక, మున్సిపల్, పోలీసు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలిస్తే లెక్కలన్నీ తేలిపోనున్నాయి. ఘటన వెలుగు చూసిన క్రమంలో ఆసుపత్రి శవాగారం వద్ద ప్రత్యేకంగా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇక నుంచి వివరాలన్నీ శవాగారం అసిస్టెంట్లతోపాటు సెక్యూరిటీ సిబ్బంది వద్ద ఉన్న రిజిస్టర్లలోనూ నమోదు చేసేలా చర్యలు చేపట్టారు.

తక్కువ రవాణా ఛార్జీలతో ఉచిత ఇసుక

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉచిత ఇసుక విషయంలో సాంకేతిక ఇబ్బందులను అధిగమించాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. సంబంధిత అధికారులు, కాల్ సెంటర్ సాంకేతిక ఉద్యోగులతో ఆమె శనివారం సమావేశం నిర్వహించారు. కాల్‌సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును తక్షణం పరిష్కరించాలని సూచించారు. కొందరు మధ్యవర్తులు, మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ బుకింగ్ పేరిట పెద్ద మొత్తాల్లో వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని వెల్లడించారు. అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే 93914 45753, 86882 91997, 81869 39223, 95501 75144 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.



కలెక్టర్ నాగరాణి

రూ.436కే బీమా రక్షణ.. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు. దీనికి ఏడాదికి రూ.436 మాత్రమే ప్రీమియం చెల్లించాలన్నారు. ఇది సాధారణ మరణానికి మాత్రమే వర్తిస్తుందన్నారు. ప్రధాన మంత్రి సురక్ష యోజనకు రూ.20 చెల్లిస్తే ప్రమాద మరణానికి బీమా వర్తిస్తుందన్నారు. ఈ రెండు పథకాల ద్వారా రూ.2 లక్షల బీమా పొందొచ్చని పేర్కొన్నారు.

బీచ్‌కు రావొద్దు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్, కేపీపాలెంసౌత్‌లలోని బీచ్‌లకు ఆదివారం పర్యాటకులకు అనుమతి లేదని తహసీల్దారు కె.రాజ కిశోర్ తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్ర అలలు ప్రమాదకరంగా ఉన్నాయని, బీచ్‌కు రావొద్దని ఆయన సూచించారు.

శుభ్రతతో ఆహ్లాద వాతావరణం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆహ్లాదకర వాతావరణంలో ఆరోగ్యంగా జీవించవచ్చని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ అన్నారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బందితో కలిసి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శ్రమదానం చేసి పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించారు. ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశానుసారం న్యాయస్థానం ప్రాంగణాన్ని శుభ్రం చేశామన్నారు. న్యాయమూర్తులు మంగాకుమారి, సునీల్ కుమార్, శ్రీనివాసమూర్తి, బులి కృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతారామ్, గౌరవాధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ తదితరులు

భీమడోలులో చిరుత కలకలం

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు కూడలి ప్రాంతంలో శనివారం రాత్రి చిరుత సంచారం కలకలం రేపింది. కూడలి సమీప ద్వారకాతిరుమల మండలంలోని ఎం.నాగులపల్లి శివారు అందనాలమ్మ గుడి(చెరువు) ప్రాంతంలో తిరుగుతున్న చిరుతను స్థానికులు గుర్తించారు. వెంటనే అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలికి చేరుకొని కాలి గుర్తులను పరిశీలించారు. చిరుత సంచారాన్ని పోలీసులు నిర్ధారించారు. భీమడోలు మండలం పోలసానిపల్లి, సూరప్పగూడెం, అర్జావారిగూడెం, అంబరుపేట, ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి పరిసరాల్లో తిరిగే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. భీమడోలు సీఐ విల్సన్, ఎస్సై వై.సుధాకర్ తమ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.



చిరుత కాలి గుర్తులను పరిశీలిస్తున్న అటవీ, పోలీసు అధికారులు

ఊళ్లు కడతామని.. బీళ్లుగా వదిలేశారు!

- నిర్మానుష్యంగా పేదల లేఅవుట్లు
- వసతుల లేమితో నిర్మాణాలు దూరం

పాలకొల్లు, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: అయిదేళ్ల వైకాపా పాలనలో పేదల లే అవుట్లపై ప్రదర్శించిన నిర్లక్ష్యానికి సాక్ష్యాలివి. ఊళ్లు కడుతున్నామని ఊదరగొట్టిన మాజీ సీఎం జగన్ చివరకు ఆయా లేఅవుట్లను బీళ్లుగానే వదిలేశారు. కనీసం నడవడానికి రహదారి సౌకర్యం కూడా లేని మారుమూల ప్రాంతాల్లో చేల మధ్యలో లేఅవుట్లను కేటాయించడంతో నేటికీ అక్కడకు వెళ్లలేని దుస్థితి. పెనుగొండ మండలం సిద్ధాంతం, పాలకొల్లు మండలం కాపవరం లేఅవుట్లది ఇదే దుస్థితి. జిల్లాలోని చాలా గ్రామాల్లోని లేఅవుట్లలో కనీసం ఒక్క ఇటుక కూడా పెట్టనివి పదుల సంఖ్యలో ఉన్నాయి. తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు లేక కొన్ని లేఅవుట్లు బీళ్లుగా, మరికొన్ని చిట్టడవుల్లా తయారయ్యాయి.



చిట్టడవికాదు లే అవుటే.. పెనుగొండ మండలం సిద్ధాంతంలో..



దగ్గులూరు జగనన్నకాలనీలో రహదారి దుస్థితి..

జిల్లాలో మొత్తం లేఅవుట్లు- 625
మంజూరైన ఇళ్లు 70,119
పూర్తయినవి 29,875



పాలకొల్లు మండలం కాపవరంలో చేల మధ్య కట్టింది రెండిళ్లే..

పాలకొల్లులో రక్తశుద్ధి కేంద్రం

మంత్రి నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 60 రోజుల్లో డయాలసిస్ సెంటర్ సిద్ధం చేయమని సంబంధిత ఆరోగ్య వైద్య అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో రెండు డయాలసిస్ సెంటర్‌లు మంజూరు కాగా ఒకటి పాలకొల్లు, రెండోది ధర్మవరంలో ఏర్పాటు చేయనున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం సందర్శించిన మంత్రి వార్డుల్లో పర్యటించి రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులపై కొత్త ఆసుపత్రి వద్ద సంబంధిత అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. కొత్త భవనాలపై సంబంధిత మ్యాప్‌లను మంత్రి పరిశీలించారు. మిగిలిన పనులు వేగంగా జరగాలని, సాధ్యమైనంత తొందరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆసుపత్రి చుట్టూ మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఏపీ మెడికల్ కార్పొరేషన్ ఈఈ యు.ఎస్.వై.రాజబాబు, డీసీహెచ్ డా.పి.సూర్యనారాయణ, డీఈ ఎం.శ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంటు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రి వద్ద అధికారులతో సమావేశమైన రామానాయుడు

ముగ్గురు కాల్‌మనీ నేరస్థుల అరెస్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అధిక వడ్డీలకు అప్పులివ్వడం.. సకాలంలో నగదు ఇవ్వకపోతే బాధితులను బెదిరించడం.. ఇళ్లలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మహిళలను లైంగిక వేధించడం.. తదితరాలకు పాల్పడుతున్న ముగ్గురు కాల్‌మనీ నేరస్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ వివరాలు వెల్లడించారు. సత్రంపాడు టెలికాంనగర్‌కు చెందిన మేడపాటి సుధాకర్‌రెడ్డి కొన్నాళ్లుగా నగర పరిసర ప్రాంతాల ప్రజలకు అధిక వడ్డీలకు అప్పులిస్తున్నాడు. తిరిగి నగదు వసూలు చేసే క్రమంలో వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడు. ఇంట్లోని మహిళలను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. బాధితుల ఇళ్లలోకి వెళ్లి ద్విచక్ర వాహనాలు, ఏసీలు, ఇతర విలువైన సామగ్రి ఎత్తుకెళ్లేవాడు. ఇతడికి మరికొందరు సహకరించేవారు. ఈ ముఠాపై ఏలూరు ఒకటి, రెండు, మూడో పట్టణ పోలీసుస్టేషన్లతోపాటు టి.నరసాపురం, ముసునూరు స్టేషన్లలో ఏడు కేసులు నమోదయ్యాయి. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు ప్రధాన నిందితుడు మేడపాటి సుధాకర్ రెడ్డి, అతడి అనుచరులు అల్లాడ లావణ్య, తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చెందిన వీరమల్ల రాజేశ్‌ను శనివారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే గూడవల్లి విద్యాసాగర్, మహ్మద్ అఖిల్ రెహ్మాన్ అరెస్టు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.



EENADU Classifieds

AGRI BUSINESS

NURSERY

15,000 Sft. లీజుకు అందుబాటులో ఉంది లేదా పాలీహౌస్ వ్యాపారం చేయుటకు ఆసక్తి గలవారు కావాలి. 2,500 Sft. లో నిర్మించిన పాలీహౌస్, నీరు మరియు విద్యుత్ అందుబాటులో ఉంది. జమ్మికుంట (కరీంనగర్ జిల్లా). 93470 18258.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

AP ప్రభుత్వంచే ఆమోదం పొందిన ఇసుక లారీ / ట్రాక్టర్లకు GPS అమ్మేందుకు డీలర్లు కావలెను.
కంపెనీ వారి సంప్రదింపు నంబర్లు:
Volty IoT Solutions
8367307070
9666841234

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

FINANCIAL SERVICES

Big Dairy farm Loan, MSME, Business, PMEGP, Mudra (CGTSME). 100% Housing Mortgage Takeover. Private Finance on Buildings, Layouts, Lands Personal Loans. ✆ 70324 93394.

ఖాళీ స్థలాలపై లోన్స్ / హోమ్ లోన్స్ / ప్రోపర్టీ లోన్స్ / బిజినెస్ లోన్స్ / పర్సనల్ లోన్స్ చేయబడును. సిబిల్ అవసరం లేదు. సంప్ర: ✆ 73968 33074.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం. 5 సం॥లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంక వెనుక భీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబీ కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.

శ్రీవిష్ణు హోమ్‌కేర్ సర్వీస్, పైడిపర్రు-తణుకు పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు బేబీకేర్, వంటపని సేవలు అందించుటకు ఆడ-మగ వర్కర్లు కలరు. D. విష్ణు. Cont: 99084 45991, 90594 88878.

REAL ESTATE

తాడేపల్లిగూడెంలో రిలయన్స్ స్మార్ట్ ప్రక్కన ఏలూరు రోడ్డుని ఆనుకుని ఉన్న 720 గజాల స్థలం మరియు Shopping కాంప్లెక్స్ అమ్మకానికి కలదు. Contact: 99630 28242, 94401 04800.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

FLAT FOR SALE

ఏలూరు మినీబైపాస్ K.K. రాజు గ్రీన్ సిటీలో గ్రీన్ స్పేస్ అపార్ట్‌మెంట్ నందు తూ॥పే॥ గల 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1461 Sft, 1323 Sft) అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. కప్‌బోర్డ్స్, హోమ్ ఆటోమిషన్. ✆ 95252 83848.

ఏలూరు శాతవాహననగర్ జ్యూట్‌మిల్లు వారి ఇంటి వెనుక ప్రశాంతి అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నం. 205, 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98481 33300.

ఏలూరు తంగెళ్ళమూడి, మావయ్యగారితోట సూర్య కళ్యాణ మండపం ప్రక్కన పార్వతి ప్యారడైజ్ నందు 1200 Sft 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94401 88188, 95539 66666.

భీమవరం మునిసిపల్ ఏరియా, సరసయ్య అగ్రహారం, FCI Colony, BJP ఆఫీసు దగ్గరలో శ్రీసాయి నిలయము నందు 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. సి-1 బ్యాంకువారిద్వారా అమ్మకమునకు కలదు. ✆ 82977 37335, 79939 38453, 99598 31538.

తణుకు నరేంద్ర సెంటర్‌లో 2BHK 1100 sft అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (24/7 CC TV & సెక్యూరిటీ), కార్ పార్కింగ్. రూ. 35 లక్షలు. 20 గజాలు రిజిస్ట్రేషన్. సెల్: 88975 31977, 93904 57276.

పాలకొల్లు ఛాంబర్స్ కళాశాల వెనుక పూలపల్లి పరిధిలో అన్ని సౌకర్యాలు గల 2 బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మబడును. పాఠశాలలు, ఆసుపత్రులు, టౌన్ షిప్పుగా అభివృద్ధి చెందినచోట గలదు. కప్పు బోర్డులు, విద్యుత్ పరికరాలు గలవు. కాంటాక్ట్ సెల్: 98482 11134, 99494 15035.

భీమవరం, 2 టౌన్, సుబ్బారాయుడు గుడి వెనుక, గృహప్రవేశమునకు సిద్ధముగా, పడమర ఫేస్, శశాంక్ ఎన్‌క్లేవ్ నందు ప్రీమియం 2 BHK ఫ్లాట్స్ (1350 S.Ft) అమ్మబడును. ✆ 92466 32666.

HOUSE FOR SALE

నివాస భవనం అమ్మకం
1. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, కడకట్ల ఏరియా, ఆర్. ఎస్. నెం. 140/7బి లోని 320 చ॥గ॥ల స్థలం అందు గల భవనం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN002)
2. ఆర్.ఎస్.నెం. 201/5 లోని 126 చ॥గ॥ల స్థలం అందు గల క్రింది, మొదటి, రెండవ అంతస్తులతో కూడిన భవనం బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN004)
Visit website : www.ebkray.in
98660 27578
91609 49910

ఏలూరు RR పేట చింతచెట్టు వీధిలో అన్నిసదుపాయాలతో 6 డబుల్ బెడ్‌రూం పోర్షన్‌ల తూ॥పే॥ 3 అంతస్తుల బిల్డింగ్ 150 గజాల ఖాళీ స్థలంతో మొత్తం 361 గజాలు అమ్మబడును. సంప్ర॥ ✆ 99591 11694.

ఏలూరు టీడీ కాలనీ క్రాంతినగర్‌లో ఉ॥పే॥లో 150 చదరపు గజాల్లో గల న్యూ 2 BHK ఇండిపెండెంట్ హౌస్‌లు రెండు అమ్మకమునకు కలవు. ✆ 90630 30268.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్‌రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్ / వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకం. ✆ 9948847689, 9553511126.

తణుకు- గర్ల్స్ హైస్కూల్ దగ్గర ఉత్తరం పడమర కార్నర్ బిట్ 143 చ॥గ॥లో ఉన్న 3 స్టైయిర్స్ బిల్డింగ్ అమ్మకం. రేటు 95 లక్షలు. 50 లక్షలు పైన లోన్ వస్తుంది. ✆ 94901 05646.

పాలకొల్లు రంగమన్నారుపేటలో 190 గజాలు రెండు అంతస్థుల సౌత్, వెస్ట్ ఫేసింగ్ గల బిల్డింగ్ అమ్మబడును. కాంటాక్ట్: 9849133591

Rjy, బొమ్మూరు నేతాజీనగర్‌లో S/W కార్నర్ 117 చ॥గ॥లలో G+1 కొత్త బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 98663 31213, 94948 45474.

ఏలూరు చొదిమెళ్ళ RTO ఆఫీస్ NRB గోల్డెన్ సిటీలో ఈస్ట్ ఫేసింగ్ 134 చ॥గ॥ G+2 న్యూ బిల్డింగ్ రెడిటూ ఆక్యూపే అమ్మకము. ✆ 99629 92251.

అత్తిలి గ్రామంలో డోర్ నెంబర్ 16-17, బ్యాంకు వీధి, బంగారయ్య గారి ఇంటివద్ద 306 చదరపు గజాలలో నిర్మించిన (బండి సత్యనారాయణమూర్తి గారి ఇల్లు) 2 BHK, 3 ఫ్లాట్స్ ఉన్న ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. Cont: ✆ 98660 15705, 94918 65636.

ఏలూరు, తంగెళ్ళమూడి (క్రాంతినగర్)లో 165 చ॥గ॥లలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ పడమర, ఉత్తరం కార్నర్ బిల్డింగ్ DTCP అప్రూవ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 79893 11996.

LAND FOR SALE

LAND FOR SALE
ద్వారకా తిరుమల కు 4 K.M దూరంలో ఏలూరు - కామవరపుకోట రోడ్ నుండి వయా వడ్లపల్లి to వెంకట కృష్ణాపురం రోడ్ ఫేసింగ్, గుండుగొలను గుంట పంచాయితీ, 16 ఎ॥ 50 సెంట్లు పామాయిల్, కొబ్బరి మరియు కోకోతోట, పుష్కలమైన నీరు, 2 బోర్లు, డ్రిప్, సర్వెంట్స్‌కు వసతి గల భూమి 2/3/4/5 ఎకరాలుగా కూడా అమ్మబడును. ఫెన్సింగ్ మరియు గేట్స్ కలవు. సీరియస్ పార్టీస్ మాత్రమే సంప్రదించగలరు.
వి. ప్రభాకర్
Ph/ WhatsApp No: 94405 24616

భీమవరం మండలం (శ్రీరామపురం (వెంప) గ్రామం) చేపలు/ రొయ్యలు చెరువు అమ్మకమునకు. 12 ఎకరాలు జిరాయితీ, 6 ఎకరాలు పట్టా భూమి కలదు, రహదారి మరియు కరెంట్ సౌకర్యం కలదు. Contact: 9490172445.

పశ్చిమగోదావరి జిల్లాలో 10 ఎకరాలు పామాయిల్, 10 ఎకరాలు వరి పొలం, 5 ఎకరాలు కోకో కొబ్బరి పొలములు అమ్మకం. సంప్ర॥ ✆ 95159 24369, 97042 01159.

PLOT FOR SALE

Jangareddy gudem 3200 sq.yds for sale (town, main road bit). Ph: 7337335254

స్థలములు అమ్మకం
1. తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామంలో ఎ.2.72 సెంట్లు లేదా 13164.80 చ॥గ॥ల స్థలం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN001)
2. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 10వ వార్డు, ఎల్.పి.నెం.374/86, ప్లాట్ నెం.17 లోని 361.66 చ॥గ॥ల స్థలం బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN003)
Visit website : www.ebkray.in
98660 27578
91609 49910

ఏలూరు- శాంతినగర్ 6 వ రోడ్‌లో 256 గ॥లు టెలికాం నగర్‌లో 221 గ॥లు, చొదిమెళ్ళ RTO ఆఫీస్ వద్ద 300 గ॥లు అమ్మకము. ✆ 90007 51188.

కాకినాడ 100అ. ఏడీబి రోడ్డు మీద, అచ్చింపేట జం. టు లైటుహౌస్ దారిలో, 3పక్కల రోడ్లుతో, సంస్థలకు అనువుగా మంచి 1345 చ.గ. వాణిజ్య స్థలం అమ్మకానికి కలదు. Ph: 9347073899.

తాడేపల్లిగూడెం, వార్డు నెం: 32, అడపా వారి వీధి, హాస్పిటల్ ఎదురుగా, 50 అ॥ సిమెంట్ రోడ్డు ఫేస్‌తో, కాలేజీలు / అపార్ట్‌మెంట్స్ / హాస్పిటల్స్‌కు అనువైన 1200 చ॥గ॥ స్థలం అమ్మబడును. గ॥ 29,000/-. ✆ 96428 99979.

ఏలూరు కొత్తపేట దాసరివారి వీధిలో ఈస్ట్ ఫేస్ 158 గ॥లు, సౌత్ ఫేసింగ్ 7.5 గ॥లు మొత్తం 165.5 గ॥లు స్థలం అమ్మకము. ✆ 63093 70495, 77939 74822.

పగోజి తణుకు నడిబొడ్డులో గ్రూప్ హౌస్‌లకి అనువైన 292 గజాల ఇళ్ల స్థలం రైల్వే స్టేషన్ రోడ్డుకి దగ్గరలో అమ్మకం డైరెక్ట్ ఓనర్ 8121460643, whatsapp 8333839898

భీమవరం నుండి పాలకొల్లు హైవే రోడ్డు ప్రక్కన, లంకలకోడేరు గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా గల వెంచర్లో ప్లాట్ అమ్మకానికి కలదు. Ph: 9000966096

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ॥గ॥, 500 చ॥గ॥ స్థలాలు అమ్మబడును. వివరాలకు ✆ 92472 27391, సంప్రదించండి.

197 yd వెస్ట్, సౌత్ కార్నర్ స్థలం అమ్మకం, P.No. 520 App-mills ఎమ్ప్లాయిస్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కొలమూరు గ్రామం రాజమండ్రి. Ph: 9849201511.

ఏలూరు, తూర్పువీధి, ఏడు కాల్వల రోడ్డు సెంటర్, కనకదుర్గమ్మ గుడి ప్రక్కన సుమారు 230 చ.గ. ఉత్తర ముఖ స్థలము అమ్మబడును. cell: 94411 10244, 89196 35702.

ఏలూరు కోడేలు రోడ్డులో ఇళ్ళ మధ్యలో నున్న 261 చ.గ. స్థలం చ.గ. 7,200/- అమ్మబడును. ఇన్వెస్ట్‌మెంట్‌కి బాగుంటుంది. గవర్నమెంట్ రేటు 12,000/-. సంప్ర॥ 94946 20620.

భీమవరం (చిన అమిరం) నందు JP మెయిన్ రోడ్‌కు అతి దగ్గరలో HDFC బ్యాంకు ఎదురుగా, SBI ATM పక్క వీధిలో 342 చదరపు గజములు లేదా 7 సెంట్లు ఇంటి స్థలము (House site) అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించవలసిన నంబర్: 7899423948 లేదా 8073089747.

తాడేపల్లిగూడెం, 5 వ వార్డు రామారావుపేట బ్యాంక్ కాలనీ రోడ్, రామాలయం ఎదురుగా 300 చ॥గ॥ల స్థలం అమ్మకంనకు కలదు. (No మీడియేటర్స్) ✆ 9381785792, 9959275014.

ఏలూరు, ఎర్రజోగి మేడ నందు పడమర వీధిలో 76 గజాల ఉత్తరం, పడమర ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. పంపుల చెరువు రోడ్, కమ్ముల బాలాగారి సందు ✆: 99481 97807; 94935 85777.

ఏలూరు శెనగపప్పు బజార్ మెయిన్‌రోడ్ కమర్షియల్ బిట్ సుమారు 150 గజాలు అమ్మకం. Cont: 70952 80966.

రాజమండ్రి చుట్టుపక్కల, కొంతమూరు, కోలమూరు, పాలచర్ల, దివాన్‌చెరువు, బొమ్మూరు, గాడాలమ్మ నగర్, GPR, Janachaitanya, RK, SVL Nagar మొదలగు అన్ని పంచాయతీ సైట్స్ కొనబడును. ✆ 94905 43710.

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ భీమవరం రోడ్‌లో మూసేసిన IOCL పెట్రోల్ బంక్ వెనుక తూ॥పే॥ గల 222.5 చ॥గ॥ స్థలం అమ్మబడును. సంప్ర॥ ✆ 63001 23559.

తణుకు రైల్వే, బస్ స్టేషన్ దగ్గరలో ఉ॥పే, తూ॥పే 148 చ॥గ స్థలం అతి తక్కువ ధరకే అమ్మకం. సం॥ సెల్: 97049 14690, 94418 66179.

BHIMAVARAM PLOT FOR SALE
Commercial Plot Heart of the Town, 13 Cents, Ideal for Shopping Complex, Hotel, Hospital Etc.
Mobile: 91541 57500

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరుజిల్లా ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గుడి నుండి 1Km. 2 ఎ- 25 సెంట్లు Land for Sale. ✆ 83338 06524, 95336 64222.

SHOP FOR SALE

Hanuman Junction 3 Shops for Sale or Rent - Main Road Facing and Recent Construction. Eluru Road Ganapathi Complex. Very Convenient for Shops and Offices. ✆ 98661 23491.

LEASE/ RENT

పొలము లీజుకు ఇవ్వబడును
రాజానగరం, మురారి నందు హైవేని ఆనుకుని 5 ఎకరముల పొలము కమర్షియల్‌కి లీజుకి ఇవ్వబడును.
85005 23456

LEASE/ SALE

హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలో చేపల చెరువుకు అనువైన మంచినీటి వసతి గల 25 ఎ॥ భూమి లీజు/ అమ్మబడును. Ph: 9037774333

AGRICULTURE LANDS

ఏలూరుకు 15 కి.మీల సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గుండుగొలను గ్రామంలో నీరు విద్యుత్ రహదారి సదుపాయాలు గల్గిన 8.10 ఎకరాల వ్యవసాయ భూమి ఎకరానికి 45-50 లక్షలకు గానూ అమ్మకమునకు కలదు. ఆసక్తిగల కొనుగోలుదారులు 9494384384 నెంబరుకు తమ పేరు SMS చేయగలరు. అమ్మకందారు 3-4 గంటల్లో మిమ్మలను సంప్రదించగలరు.

TO LET

భీమవరం శ్రీరామపురం ఈస్ట్ ఫేసింగ్ త్రీ రూమ్ పోర్షన్ మంచి గాలి వెలుతురూ, మున్సిపల్ వాటర్, పూర్తిగా వాస్తు గల 1 నవంబర్ నుంచి. Ph: 9395515389.

COMMERCIAL

Commercial Hospital Building For Rent Near Old Bus Stand Eluru. Ph: 9848112379, 8106799778

ఏలూరు పడమర వీధి జానకి స్ట్రీట్‌లో 842 చదరపు అడుగులు గ్రౌండ్ ఫ్లోర్, మొదటి ఫ్లోర్ అద్దెకు కలదు. సంప్ర॥ 74161 87745.

అద్దెకు హాస్టల్ భవనము కావలెను
భీమవరం పరిసర ప్రాంతా లలో సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయు కార్మికులకు వసతి నివాసం కొరకు 100 పడకలు కలిగిన హాస్టల్ / వసతి భవనం అద్దెకు కావలెను, ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
Contact No.:
98485 44344
98485 41117

ఏలూరులో షాపులు అద్దెకు
సత్రంపాడు సోనోవిజన్, టాటా షోరూమ్ ఎదురుగా 18.5 అడుగుల వెడల్పు X 28 అడుగుల పొడవు గల (మూడు షాపులు) విడివిడిగా/ మొత్తముగా అద్దెకు ఇవ్వబడును.
✆ 86551 58309

ఏలూరు RR పేట ఓల్డ్ జయంత్ డయాగ్నొస్టిక్ బిల్డింగ్ గ్రౌండ్ + ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ ఆఫీసులుకు, హాస్పటల్స్‌కు అద్దెకు. ✆ 94919 67359, 94411 71997.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

TO-LET
భీమవరం పోలీస్‌బొమ్మ సెంటర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 2200(Sqft), 1st ఫ్లోర్ 2750(Sqft), కలది బ్యాంకులకు వ్యాపారసంస్థలకు రెస్టారెంట్స్‌కి అద్దెకు కలదు.
Cont: 97047 82782, 94408 44081

JOBS

Wanted MBBS Duty Doctors, Homeopath (BHMS) Doctors, OT Technician and Nursing Staff for Renowned Hospital in Palakolu. Contact: 94938 47988.

Wanted Staff. Collection Executives:4 Salary 12000 + Inc, Accountant Male/Female:1 Salary 15000, Cashier Male/Female:1 Salary 12000. Eluru: 99490 79797, 93927 65859.

Wanted Marketing Executives Freshers Male, Office Executives Freshers Female. Contact: 94406 20624, 63051 99989.

Wanted: 1.Technical Persons for Solar & Industrial RO Plant. Q.: B.Tech. EEE/ Mech., ITI, Exp.: atleast 2 Yrs. Sal.: 13K to 20K based on Exp. 2)Marketing Executives for Aquaculture. Q: MBA Exp.: atleast 2 Yrs. Exp. in Aquaculture Marketing. Good Communications skills. Sal: Min 15K & based on Exp. Age: 22 to 23 Yrs. Job location any where AP. Email: lokesh@geekayhatcheries.com . Ph.: 7093889906.

Wanted Electrical Engineers Qualified By ITI, Diploma or B.Tech Electrical Engineering Exp:0-10 Years, Place of Work East+ West Godavari Dist. Attractive Salary. Contact: 79950 50571 or Send Resume to gvsprojects.hrvij@gmail.com.

Wanted Mobile/ QR Code Users Data Collectors. Sal: 9K to 15K. No Calls. Only Whatsapp Your Name & Location to ✆ 73824 00366.

అర్జెంటుగా కావలెను. ఏలూరులోని ప్రముఖ ఆక్వా ల్యాబ్‌లో పనిచేయుటకు టెక్నీషియన్స్- 5, B.Sc., (BZC) 2/3 Y. Exp. మరియు సీనియర్ అకౌంటెంట్స్- 2, 4/5 Y. Exp. వారు కావలెను. కాంటాక్ట్: 80744 65098.

హైదరాబాద్, ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, పురుషులు/ స్త్రీలు కావలెను. భోజన వసతి కలదు. ఫోన్: 9912389555, 9949316903.

అమెరికా వీసా కలిగివుండి 40 సం॥ నుండి 53 సం॥లోపు గలవారు బాబుని చూసుకొనుటకు నాని (Nany) కావలెను. సంప్ర: ✆ 76599 26564.

హైదరాబాద్‌లో ఇంటి, వంటపని చేయుటకు 2-5 సం॥ ల అనుభవం & వ.25-40 సం॥ లోపు, ఏ బాదరాబందీలేని వంటమనిషి కావలెను. జీతం+వసతి+భో॥ ఫ్రీ. Ph: 9491798712

ఏలూరులో కనకదుర్గఫైనాన్స్ యందు వర్క్‌చేయుటకు కలెక్షన్ మేనేజర్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 91000 77173, 94937 27221.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

జంగారెడ్డిగూడెం, శెట్టి జ్యూయలర్స్‌లో సేల్స్ (M/F) వ॥ 18-25 సం॥లోపు అ: 10th, ఇంటర్, జీతం 15,000/- పెంచబడును. ఆఫీస్ బాయ్ - జీతం 10,000. ✆ 08821 - 224217.

హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మెకానికల్ ఇంజినీర్స్, పాలిటెక్నిక్, ITI చేసిన అభ్యర్థులు కావలెను. వసతి సదుపాయం కలదు. ✆ 94913 04689.

భువనగిరి ప్రాంతంలో Farm House లో పనిచేయుటకు మరియు వ్యవసాయ పనులు, పశువుల పనులు చేయుటకు ముగ్గురు దంపతులు కావలెను. నూతనంగా నిర్మించిన Labour గదులు కలవు. సంప్రదించండి P. మోహన్‌రెడ్డి. Ph: 8008677330.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబికేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

తూ.గో. జిల్లా నిడదవోలు శంకరాపురంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగుల సేవ చేయడానికి హెల్పర్ జీతం: రూ. 12,000/-. వంట సహాయకులు జీతం: రూ. 12,000/- కావలెను. ఉచిత భోజన, వసతి కలదు. సంప్ర॥ ✆ 94933 08199, 94409 42148.

ఏలూరులో గల ఎలక్ట్రికల్ ట్రక్కు ఆటోకి డ్రైవర్ మరియు సరుకులు డెలివరీ ఇవ్వగల డ్రైవర్ కావలెను. సంప్ర॥ ✆ 89784 89195, 94401 88195.

Fresh Choice కంపెనీ విస్తరణలో భాగంగా ప్రతి పెద్ద పట్టణములో TSI / Van Salesman అపాయింట్ చెయ్యుటలేదు. Electrical Auto Driving వచ్చిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర : 7736351695.

హోమ్ నర్సింగ్ కొరకు నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కేర్‌టేకర్స్ కావలెను. జీతం 15-25 వేలు, భోజనం + వసతి కల్పించబడును. వైజాగ్. ఫోన్ : 7386029595

ఏలూరులో విజయ వాచ్ & ఎలక్ట్రానిక్స్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్, టెక్నీషియన్స్, సేల్స్‌మెన్స్ కావలెను. సంప్ర॥ ✆ 99485 44444.

లేడీస్ హాస్టల్‌లో పనిచేయుటకు భార్యభర్త కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం 15,000. 50-60 మంది పిల్లలు హాస్టల్, మణికొండ HYD. సం॥ 77949 46519.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ను / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం; కైకలూరు; ఆకివీడు; గణపవరం హెడ్ క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం & అలవెన్సులు ఇవ్వబడును. 2 వీలర్ తప్పనిసరి. సంప్రదించండి. Ultra Tech Minerals, Guntur. Mail: ultratechminerals.gnt@gmail.com, Ph: 98482 45626 & 95733 08158. గమనిక: ఆక్వారంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్రదించవలెను.

AA కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు. రాష్ట్రం & ఇతర ప్రదేశాలలో, M/F, Age 20+, స్కిల్ / Un Skill. Call: 8019520131, WhatsApp: 9492250607.

భీమవరంలో ప్రముఖ కోచింగ్ ఇనిస్టిట్యూట్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 90305 26489.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. FMCG వాళ్ళకి ప్రాధాన్యత Salary: 12000 TA, DA Available. Ph. No: 77804 42785.

WANTED
భీమవరంలో ప్రముఖ బట్టల షోరూంలో (సాంప్రదాయ కలెక్షన్స్) పని చేయుటకు ఈ క్రింద స్టాఫ్ కావలెను.
అనుభవం కలిన ట్యాలీ డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను
ఆకర్షణీయమైన జీతం
Cont. 70197 57404

FACULTY/ TEACHERS

B.Tech, Diploma నందు ఎలక్ట్రికల్ మెకానికల్ చదివిన అభ్యర్థులు శ్రీరాఘవేంద్ర ITI భీమవరంలో టీచర్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94408 44990.

ACCOUNTING

Urgently Required Senior Accountant For Suryamitra Exim Pvt Ltd Bhimavaram, AP Salary starts from 35K. Contact: 9032563218

HOSPITALITY

Hotel Vijaya Residency Anakapalle requires experienced Operations Manager. Hotel experience compulsory. Contact: 7032661722.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.10 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు: ఐజీ



ఐజీకి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలుకుతున్న అదనపు ఎస్పీ

నరసాపురం, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ అన్నారు. నరసాపురం ఎస్డీపీవో కార్యాలయం, గ్రామీణ పోలీసు స్టేషన్లను ఆయన శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. దస్త్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పీ ఎంబీఎన్ మురళీకృష్ణ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సిబ్బంది పోలీసు వందనం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి పూర్తి స్థాయిలో నిర్మూలన దిశగా చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే గంజాయి సరఫరా, వినియోగం తదితర నేరాలకు సంబంధించిన వారి వివరాలు తమ వద్ద ఉన్నాయన్నారు. వారం దరిపై నిఘా ఉంచామన్నారు. సైబర్ నేరగాళ్ల బాధితుల వివరాలు రోజూ వెలుగులోకి వస్తున్నాయన్నారు. వీటి నివారణకు కూడా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని ఆయన సూచించారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి నగదు పోగొట్టుకున్న బాధితులు మూడు గంటలలోపు జాతీయ స్థాయి టోల్‌ఫ్రీ నెంబరు 1903కు ఫోన్ చేసి సమాచారం అందజేస్తే ఆ నగదు తిరిగి రాబట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. గల్ఫ్ బాధితుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అనంతరం డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

పిల్లలకు రుచికర భోజనం అందించండి



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు విద్యా విభాగం, టూటౌన్- న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద పిల్లలకు శుచి, రుచికర భోజనం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. స్థానిక సుబ్బమ్మదేవి, గాంధీనగర్ నగర పాలకోన్నత, శనివారపుపేట జడ్పీ ఉన్నత, సత్రంపాడు, వట్లూరు ప్రాథమిక పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, ఆహార పదార్థాలను రుచి చూశారు. సత్రంపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలవకుండా చూడాలని ప్రధానోపాధ్యాయుడ్ని ఆదేశించారు. ఆయన వెంట న్యాయవాదులు కె.కృష్ణారావు, పి.వెంకటేశ్వరరావు, జీవీ భాస్కర్, ఎ.గంగాభవాని తదితరులున్నారు.

పోలవరం గట్లకు అక్రమార్కుల తూట్లు



కంసాలిగుంటలో తవ్వకాలు జరిగిన ప్రాంతం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పోలవరం కుడి కాలువ గట్లను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. రాత్రివేళ యథేచ్ఛగా మట్టి తవ్వేస్తున్నారు. ఉంగుటూరు మండలం కంసాలిగుంటలో శుక్రవారం రాత్రి నల్లమాడుకు చెందిన ఇద్దరు నాయకులు కాలువ గట్టుపై యంత్రంతో మట్టి తవ్విస్తూ లారీల్లో తరలిస్తున్నారు. ఈ మట్టితో నల్లమాడులోని ప్రైవేటు భూమికి మెరక చేస్తున్నారు. భూ మార్పిడి చేయకుండా మెరక చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడి కారణంగా అధికారులు నోరు మెదపడం లేదని వారు పేర్కొంటున్నారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. మట్టి తవ్వకాలపై నిఘా పెడతామన్నారు. దాడులు చేసి యంత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు.

అందుబాటులో వంట నూనెలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 22 కేంద్రాల్లో బీపీఎల్ కార్డుదారులందరికీ ఆన్‌లైన్ విధానంలో వంట నూనెలను విక్రయిస్తున్నట్లు డీఎస్‌వో సరోజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డు, చరవాణి సంఖ్య తెలియజేసి వాటిని తక్కువ ధరకి కొనుగోలు చేయొచ్చన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 141, 152 రిటైల్ చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాట్‌స్టాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

గర్భిణికి చికిత్సపై నిర్లక్ష్యం

ఆస్పత్రి సిబ్బంది తీరుపై బంధువుల ఆగ్రహం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సిబ్బంది నిర్లక్ష్యంతో గర్భిణికి వైద్య చికిత్స సక్రమంగా అందలేదని ఆమె బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గూడెం మండలం ఎల్.అగ్రహారం గ్రామానికి చెందిన యర్రా శకుంతల.. నెలలు నిండటంతో మూడు రోజుల కిందట తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి వచ్చారు. ప్రసవమయ్యే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో ఆమె ఆసుపత్రిలో చేరారు. శుక్రవారం రాత్రి నొప్పులు ఎక్కువగా ఉన్నాయని విధుల్లో ఉన్న నర్సుకు చెప్పినా ఆమె పట్టించుకోలేదని బంధువులు ఆరోపించారు. శనివారం ఉదయం విధుల్లో ఉన్న నర్సులు వచ్చి గర్భిణిని పరిశీలించగా బిడ్డ బయటకి వస్తుండటాన్ని గమనించి వైద్యులకు సమాచారం అందించారు. వారు వచ్చేలోపే మంచంపై ఆడ శిశువుకు ఆమె జన్మనిచ్చారు. వైద్యులు వెంటనే తల్లీ బిడ్డలను శస్త్ర చికిత్స గదికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఎదురైందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆసుపత్రి పర్యవేక్షణాధికారి పి.సూర్యనారాయణ మాట్లాడుతూ ఆమెను ప్రసూతి వార్డుకు తీసుకెళ్లేలోపే ప్రసవం జరిగిపోయిందని, ఈ ఘటనపై విచారణ చేపట్టాం. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం అని వివరించారు.

పీఏసీఎస్ ప్రతినిధులకు 21 నుంచి శిక్షణ

ఉండి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యంపై 15 రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులు ఈ నెల 21న ప్రారంభమవుతాయని ఉండిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు శనివారం తెలిపారు. నేల పోషక యాజమాన్యం, రసాయన, సేంద్రియ ఎరువుల వినియోగం, సమస్యాత్మక నేలల యాజమాన్యం, ఎరువుల కల్తీని గుర్తించడం తదితర అంశాలపై నిపుణులతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వివరించారు. శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ, వ్యవసాయ నిర్వహణ, విస్తరణ సంస్థ ద్వారా ధ్రువపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్ -V , తాడేపల్లిగూడెం
లీజు పద్ధతిపై ప్రాంగణం కావలెను
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ బిజినెస్ ఆఫీస్-V, తాడేపల్లిగూడెం వారు FCI గోడౌన్స్ రోడ్‌లో గల తాడేపల్లిగూడెం బ్రాంచ్ (922)ను-ప్రత్యామ్నాయ ప్రాంగణానికి మార్చడానికి లీజు ప్రాతిపదికన కమర్షియల్/ఆఫీస్ ప్రాంగణాల కోసం యజమానులు/పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి టూ బిడ్ పద్ధతిలో సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
సుమారుగా అవసరమగు ఏరియా : 278 చ.మీ.ల వరకు (3000 చ.అ.లు వరకు) గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే.
ప్రాధాన్యత ప్రదేశం : తాడేపల్లిగూడెంలోని ప్రస్తుతం ఉన్న బ్రాంచ్ ప్రదేశం నుండి 1 కి.మీ. వ్యాసార్థంలో.
ఆసక్తి గల బిడ్డర్లు బ్యాంక్ వెబ్‌సైట్ https://bank.sbi/web/sbi-in-the-news/procurement-news నుండి టెండర్ ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను సీల్డ్ కవర్‌లో "రీజినల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ బిజినెస్ ఆఫీస్, 1వ అంతస్థు, డి.నెం.3-19-8/9, భూపాల్ ప్లాజా, భూపాల్ నగర్, బాష్యం స్కూల్ ప్రక్కన, తాడేపల్లిగూడెం-534101"లో తేది.11/11/2024, మధ్యాహ్నం 3.00 గంటల లోపుగా లేదా అంతకు ముందు సమర్పించాలి.
తేది : 19-10-2024 సం/- రీజినల్ మేనేజర్



స్వదేశాగమన శుభాకాంక్షలు
చెరుకువాడ గ్రామ ముద్దుబిడ్డ, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి & శ్రీ జయమంగళ మహంకాళిరావు - కుమారి గార్ల కుమార్తె డా॥ జయమంగళ దుర్గ ఫిలిప్పీన్స్‌లో MBBS పూర్తి చేసుకొని మన భారతదేశంలో సేవలు చేయడానికి తిరిగి విచ్చేస్తున్న శుభసందర్భంగా... స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేస్తూ..
డా॥ జయమంగళ దుర్గ
MBBS
Bicol Christian College of Medicine, Philippines
చెరుకువాడ, ఉండి మండలం
అన్నయ్యలు: జయమంగళ సాయి - జయమంగళ శ్రీను
వదినలు: సంధ్య - నవ్య
అక్క: బలే కుమారి - బావ: నాగరాజు
మేనకోడళ్ళు: జయమంగళ మనుహర్షిని, జయమంగళ సుసాన్విక
గాదిరాజు హరివర్మ, వైజాగ్
జయమంగళ వెంకటరమణ, మాజీ శాసనసభ్యులు, కైకలూరు MLC
కొండవీటి సాంబశివరావు, సర్పంచ్, చెరుకువాడ
అయితం కృష్ణమూర్తి బుల్లబ్బాయి & బ్రదర్స్
యువటూరి ఉమామహేశ్వరశర్మ, వరలక్ష్మి మెడికల్స్, చెరుకువాడ
దంగేటి రామలింగేశ్వరరావు, MPTC కలిసిపూడి, ఛైర్మన్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ
వుంగరాల నాగేశ్వరరావు, TDP నాయకులు
ముంగర నరసింహారావు, వడ్లగాడితిప్ప
కొండవీటి బాబూరావు (మాష్టారు), చెరుకువాడ
సైదు రాధాకృష్ణ, SRK ఆక్వాఫీడ్స్, గాంధీనగరం

కార్యాలయంలోనే కుప్పకూలిన వీఆర్వో



సుబ్బారావు (పాత చిత్రం)

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం మండలం ఎల్‌వీఎన్ పురం గ్రామ రెవెన్యూ అధికారి పీడీఎస్ సుబ్బారావు(47) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక సచివాలయంలో విధి నిర్వహణలో ఉన్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలారు. గుర్తించిన స్థానికులు ఆయనను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని సహచర ఉద్యోగులు తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలోనే వీఆర్‌ఏగా పనిచేసిన ఆయన వీఆర్వోగా ఉద్యోగోన్నతి పొంది పలు చోట్ల పనిచేశారు. ఇటీవలే ఎల్‌వీఎన్ పురం బదిలీ అయ్యారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతికి వీఆర్వోల సంఘం ప్రతినిధులు సంతాపం తెలిపారు.

గుడిలో కిరీటాన్ని అపహరించిన మహిళకు రిమాండ్

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం వేల్పూరులో ఇటీవల ఆలయంలో జరిగిన చోరీకి సంబంధించిన మహిళను అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్సై మూర్తి తెలిపారు. వేల్పూరులో విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15న గర్భ గుడిలో తెలియని వ్యక్తులు చొరబడి స్వామి అలంకరణకు ఉపయోగించే సుమారు 500 గ్రాముల వెండి కిరీటాన్ని అపహరించుకుపోయారు. ఈమేరకు గ్రామానికి చెందిన హనుమంతరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితురాలిని గుర్తించారు. కోనసీమ జిల్లా మలికిపురానికి చెందిన అల్లం దేవి అలియాస్ దుర్గను అరెస్టు చేసి ఆమె నుంచి వెండి కిరీటాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

ఈనాడు ప్రతిభ
pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

■ 24/7 గంటలు పనిచేసే ధాన్యం ఏటీఎమ్‌ను దేశంలో తొలిసారిగా 2024, ఆగస్టు 8న ఏ రాష్ట్రంలో ప్రారంభించారు? (జాతీయ ఆహార భద్రతా కార్యక్రమం కింద ఈ ఏటీఎమ్‌ను ప్రారంభించారు.) జ: ఒడిశా

■ 2024, ఆగస్టు 2 నుంచి 7 వరకు అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సును ఏ నగరంలో నిర్వహించారు? (వ్యవసాయ ఆర్థికవేత్తల అంతర్జాతీయ సంఘం ప్రతి మూడేళ్లకోసారి ఈ సదస్సును నిర్వహిస్తోంది. 1958లో చివరిసారిగా ఈ సదస్సుకు ఈ నగరం ఆతిథ్యం ఇచ్చింది.) జ: న్యూదిల్లీ

■ ఇటీవల భారతదేశం ఏ దేశానికి సుమారు 1400 కిలోల క్యాన్సర్ నివారణా మందులను పంపి వార్తల్లో నిలిచింది? (ఈ దేశ ప్రథమ మహిళ అస్మా అసద్ కూడా లుకేమియా బారినపడ్డారు.) జ: సిరియా

■ శాస్త్రవేత్తలు తాజాగా ఏ గ్రహం పై నీటి రిజర్వాయర్‌ను కనుక్కున్నారు. (కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం ఈ పరిశోధనను నిర్వహించింది. 'లిక్విడ్ వాటర్ ఇన్ ద మార్షియన్ మిడ్-క్రస్ట్' పేరుతో ఈ అధ్యయన ఫలితాలను ప్రచురించారు.) జ: అంగారకుడు

■ 'వరల్డ్ వాటర్ వీక్ 2024' ను 2024, ఆగస్టు 25 నుంచి 29 వరకు ఏ థీమ్ తో నిర్వహించారు?
జ: 'బ్రిడ్జింగ్ బోర్డర్స్: వాటర్ ఫర్ ఏ పీస్‌ఫుల్ అండ్ సస్టైనబుల్ ఫ్యూచర్'


మరింత సమాచారం

ప్రిపరేషన్ టెక్నిక్

పరీక్షలు ఎప్పుడూ ఒకే రకంగా ఉండవు. జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రశ్నల స్టైయిలో, అడిగే విధానంలో, వెయిటేజిలో మార్పులు వస్తుంటాయి. వాటిని గమనిస్తూ ప్రిపరేషన్ విధానాన్ని రూపొందించుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు.

డీఎస్సీ-2024 బయాలజీ

SENIOR INTER Zoology



Partially digested fluid form of food

2 Marks

Digestion and Absorption

1) Give the dental formula of adult human beings.

A: The dental formula of adult human being is 2123/2123. This formula explains the arrangement of teeth in each half of both jaws.

★ They are Incisors(I) = 2/2; Canines (C) = 1/1; Premolars(Pm) = 2/2 and Molars (M) = 3/3.

Q&A

2) Bile juice contains no digestive enzymes. Yet it is important for digestion. How?

A: ★ Bile juice does not contain digestive enzymes.

★ The bile salts emulsify 'fats' in to small lobules or micelles. (Emulsified fats).

★ Bile also activate the enzyme Lipase. This Lipase converts emulsified fats in to fatty acids and glycerol. Hence, Bile juice plays a vital role in the digestion of fats.

3) What would happen if HCl were not secreted in the stomach?

A: If HCl were not secreted in the stomach...

★ Pepsinogen would not be activated in to Pepsin.

★ Proteins digestion would not start in the stomach.

★ The micro organisms present in the food would not be killed by high pH 1.8.

4) What is Chyme?

A: Chyme is the acidic, Partially digested fluid form of food in the stomach.

Some More Important Questions

2 Marks

1) Name different types of papillae present on the tongue of man?

2) What is the hardest substance in the human body? What is its origin?

For answers


- K. Ravi Charan

SUBSCRIBE CHANNEL

ఆకస్మిక చలనాల పరంపరలు!

విపత్తు నిర్వహణ

అకస్మాత్తుగా సంభవించే విపత్తుల్లో ప్రధానమైంది, అత్యంత ప్రభావం చూపగలిగేది భూకంపం. భూనిర్మితిలో వచ్చే సహజ మార్పుల వల్ల పుట్టే శక్తి తరంగాలతో ఉపరితలం కంపించి బీటలు వారుతుంది. నిమిషం కంటే తక్కువ వ్యవధిలో ఏర్పడే ఆ కంపనాలే పెనువిధ్వంసాన్ని సృష్టిస్తాయి. విపత్తు నిర్వహణ పరిజ్ఞానంలో భాగంగా భూకంపాలకు దారితీసే కారణాలు, వాటిని వివరించే శాస్త్రీయ సిద్ధాంతాలను పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. భూకంపాల రకాలు, వాటి లక్షణాలు, భూపటల నిర్మాణ స్వభావం, భూపలకల కదలికలు, భూకంప తీవ్రతను నిర్ణయించే అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.



భూకంపాలు

భూకంపం అంటే భూమి ఉపరితలంగా పిలిచే భూపటలం/ప్రావారంలో ఆకస్మికంగా వచ్చే కంపనం లేదా ప్రకంపన చలనం. భూపటలం లేదా ప్రావారంలో మొదలై, నాభి నుంచి జనించే ప్రకంపన తరంగాల పరంపరలనే భూకంపాలని పేర్కొనవచ్చు. శిలలు అంతర్గతంగా బలాల వల్ల ఆకస్మిక స్థానభ్రంశం చెందినప్పుడు శక్తి వెలువడుతుంది. అది తరంగాల రూపంలో నలుదిశలా వ్యాపిస్తూ ప్రకంపనలు సృష్టిస్తుంది. భూకంపాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సిస్మాలజీ' అంటారు.

భూకంపాలకు కారణాలు:

1) **ఉపరితల కారణాలు:** ఇవి భూమి ఉపరితలంపై ఏర్పడతాయి. పెద్ద పెద్ద కొండ చరియలు జారడం, హిమానీనదాలు ప్రవహించడంతో చోట హిమపాతాలు సంభవించడం, గనులున్న ప్రదేశాల్లో సొరంగాల పైకప్పు కూలడం, పర్వత ప్రాంతాల్లో భూపాతం లాంటి కారణాలతో భూకంపాలు ఏర్పడతాయి. భూ అంతర్భూజలం ప్రవాహంతో గృహాల పైకప్పులు కూలిపోవడం వల్ల కూడా భూకంపాలు సంభవిస్తాయి. భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడం, పెద్ద పెద్ద కృత్రిమ జలాశయాల వల్ల, భూమిలోని ఖనిజాల కోసం తవ్విన సొరంగాల పైకప్పులు కూలడం వల్ల భూకంపాలు రావచ్చు. ఈ విధంగా ఉపరితల కారణాలతో ఏర్పడేవి తీవ్రమైనవి కావు. అతి తక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. ఇవి ఏర్పడటంలో మానవ ప్రమేయం ఎక్కువగా ఉంటుంది. భూపటలంలో దిగువన ఏర్పడే శక్తులు లేదా బలాలు ఈ రకమైన భూకంపాలకు కారణమవుతాయి.



2) **అగ్నిపర్వత సంబంధిత కారణాలు:** అగ్నిపర్వతాలు పేలడం వల్ల భూకంపాలు సంభవిస్తాయి. అగ్నిపర్వత ప్రదేశాల్లో భూ అంతర్భాగంలోని శిలాద్రవం కదలడం వల్ల అగ్నిపర్వతాల నుంచి శిలాద్రవం పైకి వచ్చినప్పుడు భూగర్భంలో శూన్య ప్రదేశాలు ఏర్పడతాయి. ఈ శూన్యప్రదేశాల మీద ఉండే శిల బరువుకు భూమి కిందకు కుంగి భూకంపాలు వస్తాయి.

3) **స్థితిస్థాపక నిరోధక సిద్ధాంతం:** హెచ్.ఎఫ్.రీడ్ ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. పలకలు సాపేక్ష చలనాలు కలిగి ఉన్నప్పుడు శిలలు తట్టుకోలేనంతగా వికృతి బలం వృద్ధి చెందుతుంది. ఈ బలం శిల ప్రతిఘటన శక్తిని మించినప్పుడు శిలలు విచ్ఛేదనం చెంది అల్ప వికృతి బలం స్థానానికి చేరుకుంటాయి. ఈ సిద్ధాంతానికి 'స్థితిస్థాపక నిరోధక సిద్ధాంతం' అని పేరు.

4) **పాతాళ సంబంధమైన కారణాలు:** వీటి వల్ల భూకంపాలు చాలా అరుదుగా వస్తాయి. భూ అంతర్భాగంలో కలిగే రేడియో ధార్మిక విచ్ఛిత్తి, రసాయనిక చర్యలతో జరిగే మార్పులు దీనికి కారణాలు. ఇవి భూఉపరితలానికి 24 కి.మీ. నుంచి 640కి.మీ. లోతు వరకు సంభవిస్తాయి.

5) **పలక విరూప కారకాల సిద్ధాంతం:** ప్రపంచంలోని శక్తిమంతమైన భూకంపాలు విరూప కారక బలాల వల్లే వస్తున్నాయి. విరూప కారక బలాల్లో తన్యత, సంపీడన బలాలు భూపటలంపై పనిచేస్తాయి. భూపటలంలోని రాతిపొరల్లో చాలాకాలంగా ఉన్న బలాల వ్యత్యాసాల వల్ల కొన్ని ప్రదేశాల్లో భ్రంశాలు ఏర్పడి శిలాపొరల్లోని శక్తి వ్యత్యాసాలు సర్దుకుని ప్రతిబలం సడలి భూకంపం వస్తుంది. తర్వాత భూమి స్థిరత్వాన్ని పొందుతుంది. ఈ సిద్ధాంతం ప్రకారం పలకలు చలనంలో ఉండే భూప్రావారంపై కదులుతూ ఉష్ణసంవహన ప్రవాహాలుగా భావించే కొన్ని అనిర్ధారిత యంత్రాంగాల వల్ల ప్రభావితమవుతుంటాయి. ఈ పలకలు ఒకదానికొకటి తాకినప్పుడు భూపటంలో ఒత్తిడి కలుగుతుంది. ఈ ఒత్తిళ్లను పలకల హద్దుల వెంట జరిగే చలనాల ఆధారంగా వర్గీకరించవచ్చు.

ఎ) ఒకదానికొకటి దూరంగా జరగడం బి) ఒకదానికొకటి ఎదురెదురుగా నెట్టుకోవడం సి) ఒకదాని అంచుపై మరొక దాని అంచు జారడం.

పలకల హద్దుల వద్ద జారడం లేదా పగుళ్ల ద్వారా సంచితశక్తిని విడుదల చేసే ప్రతిబల ప్రాంతాలను 'భ్రంశాలు' అంటారు.

6) **స్థితిస్థాపకత సిద్ధాంతం:** దీని ప్రకారం విరూప కారక పలకల చలనం నిరంతరం భూపటలంపై ప్రతిబలం లేదా ఒత్తిడి కలగజేస్తూనే ఉంటుంది. అది యాదృచ్ఛికంగా గరిష్ఠ అవలంబన వికృత బిందువుకు చేరుతుంది. అప్పుడు భ్రంశం వెంట పగులు ఏర్పడి, వికృత బలం నుంచి విడుదలయ్యే వరకు శిల తన సొంత స్థితిస్థాపక బలాల కింద ఎగసిపడుతుంది. భ్రంశ పగుళ్ల ఉత్పత్తి చేసే కంపనాలను భూకంప తరంగాలు అంటారు. ఇవి భూకంప నాభి నుంచి అన్ని దిశలకు ప్రసరిస్తాయి.

భూ చలనాలు: భూకంపాల వల్ల వచ్చే భూచలనాలు పలురకాల విధ్వంసక ప్రభావాలను కలిగి ఉంటాయి. అందులో కొన్ని-

1) **భూ కదలిక:** నేల ద్వారా ప్రకంపన తరంగాలు ప్రయాణించడం వల్ల నేల ముందుకు, వెనుకకు చలిస్తుంది. 2) **మృత్తికా భంగాలు:** భూకదలిక వల్ల నేల ద్రవీకరించడంతో భూపాతాల్లాంటివి ఏర్పడతాయి. 3) **ఉపరితల భ్రంశ పగుళ్లు:** పగుళ్లు, నిలువు చీలికలు మొదలైనవి. 4) **వేలా తరంగాలు:** జలాశయ ఉపరితలంపై వచ్చే అతిపెద్ద తరంగాలు. ఇవి తీర ప్రాంతాల్లో భారీ నష్టం కలిగిస్తాయి.

భూకంప లక్షణాలు: భూకంపాలు సహజంగా సంభవిస్తాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఆకస్మికంగా ఎప్పుడైనా వస్తాయి. ★ వరదలు, చక్రవాతాలు, ఇతర ప్రధాన ఆకస్మిక విపత్తులకు దారితీసే వైపరీత్యాలకు హెచ్చరిక వ్యవధి ఉంటుంది. అందువల్ల వాటిని ఎదుర్కోవడానికి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి, వాటి బారి నుంచి ప్రజలను రక్షించడానికి కొంతమేరకు అవకాశం ఉంటుంది. భూకంపాలు ముందుగా ఊహించడానికి లేదా నివారించడానికి అవకాశం లేదు. అయినప్పటికీ భూకంప విధ్వంసాన్ని తగ్గించవచ్చు. అత్యధిక శాతం విధ్వంసం భూకంపాల వల్ల కాకుండా కాంక్రీటు నిర్మాణాలు కూలడం వల్ల జరుగుతుంది. భూకంపాల వల్ల సంభవించే మరణాల్లో 95% భవనాలు కూలిపోవడం వల్లే జరుగుతున్నాయి. ★ భూకంప ప్రకంపనలు విభిన్న పౌనఃపున్యాలు, వేగాల్లో సంభవిస్తాయి. భూకంపం వాస్తవ పగుళ్ల ప్రక్రియ కొద్ది సెకన్ల పాటే ఉంటుంది. భారీ భూకంపానికి అయితే ఒక నిమిషంపాటు ఉంటుంది. ★ అత్యధిక శాతం భూకంపాలు స్వల్ప కంపనాలే. అయితే భారీ భూకంపాలు స్వల్ప కంపనలతో మొదలై వేగంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విధ్వంసకర అఘాతాల రూపం దాల్చి, క్రమంగా తగ్గిపోయే ప్రకంపనలుగా ముగుస్తాయి. ★ వరదల్లాంటి కొన్ని సహజవైపరీత్యాలు భూగోళం మొత్తం విస్తరించి ఉన్నప్పటికీ, కొన్ని వైపరీత్యాలు నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతాయి. అలాంటి వాటికి భూకంపాలు ఉదాహరణగా చెప్పవచ్చు. భూకంపాలు సాధారణంగా భూపటలంలోని రెండు విభాగాలు కలిసే భౌగోళిక భ్రంశం వెంట సంభవిస్తాయి.

భూకంపాలు రకాలు:

నాభి లోతు ఆధారంగా భూకంపాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

ఎ) **గాధ భూకంపాలు:** ఇవి ఉపరితలం నుంచి 0-60 కి.మీ. వరకు వ్యాపించి ఉంటాయి. ఈ తరహా భూకంపాలు తరచూ సంభవిస్తాయి. భూకంపనాభి భూఉపరితలానికి సమీపంలో ఉండటంతో తీవ్ర విధ్వంసం సృష్టిస్తాయి.

బి) **మాధ్యమిక భూకంపాలు:** ఇవి 60 కి.మీ. నుంచి 300 కి.మీ లోతు వరకు వ్యాపించి ఉంటాయి.

సి) **అగాధ భూకంపాలు:** ఇవి 300 కి.మీ. నుంచి 700 కి.మీ. లోతు వరకు వ్యాపించి ఉంటాయి.

ఉదాహరణకు సబ్‌డక్షన్ మండలాలు. 1933-34, 1943ల్లో ఇండొనేసియాలో అగాధ భూకంపాలు నమోదయ్యాయి. అగాధ నాభి భూకంప తరంగాలు భూఉపరితలానికి చేరేసరికి వాటి ప్రభావం తగ్గిపోతుంది. ఇవి చాలా అరుదుగా మాత్రమే విధ్వంసకరంగా మారతాయి.



రచయిత: ఇ. వేణుగోపాల్

ఏఐపై ట్రిపుల్ ఐటీ విద్యార్థుల గురి
నూజివీడు ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన తరగతులు



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో పీయూసీ-1 విద్యార్థులకు శనివారం 'డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)'పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఏఐను ఉపయోగించి భవిష్యత్తులో అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించే లక్ష్యంతో ఉంది. దీంట్లో భాగంగా ఆర్జీయూకేటీ, ఐఐటీ మద్రాస్ సహకారంతో ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు క్యాంపస్‌లలోని సుమారు 235 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఏఐపై అవగాహన కల్పిస్తున్నారు. ఎనిమిది వారాల కార్యశాలను నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ట్రైనింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ప్లేస్‌మెంట్స్, ఇంటర్న్‌షిప్‌లు, ఇంక్యుబేషన్ డీన్ పి.శ్యామ్ తెలిపారు. విజయవంతంగా కార్యశాల పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

టెట్‌కు 22 మంది గైర్హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో శనివారం జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 22 మంది గైర్హాజరైనట్లు డీఈవో జి.నాగమణి తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో జరిగిన పరీక్షకు మొత్తం 158 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయినిపై చర్యలు



ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడుతున్న హిందూ సంఘాల సభ్యులు

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని టేలరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిపై చర్యలు తీసుకుంటున్నట్లు ఆ పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పోతుల జగన్మోహనరావు ప్రకటించారు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అయ్యప్ప స్వామి మాలతో పాఠశాలకు వచ్చిన తమను ఉద్దేశించి ఉపాధ్యాయిని వ్యాఖ్యలు చేసినట్లు అన్నదమ్ములైన ఇద్దరు విద్యార్థుల శనివారం వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. దీనిపై వారి తండ్రి లంక దుర్గాప్రసాద్ పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌కు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో సమాచారం తెలుసుకున్న హిందూ సంఘాల సభ్యులు పాఠశాల వద్దకు వచ్చి ఆందోళన చేశారు. దీంతో జగన్మోహనరావు ఆ ఉపాధ్యాయిని కోమలిని మూడు రోజులు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడంతో ఆందోళనకారులు శాంతించారు.

జిల్లా అభివృద్ధిపై దిశా నిర్దేశం: రఘురామ

కాళ్ల, ఉండి, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తోందని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. కాళ్ల మండలం పెదఅమిరంలోని తన కార్యాలయంలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమీక్షలో చర్చించిన అంశాలను వివరించారు. 'జిల్లా అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేలెవరు రాజీపడాల్సిన అవసరం లేదు. ఇసుక దొరకలేదనే మాట వినిపించకూడదు, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు. నాయకుల ప్రమేయం లేకుండా చూడాలి. భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇసుకపై ప్రతిపక్షం లేనిపోని అపోహలు సృష్టిస్తోంది. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. గత ప్రభుత్వ హయాంలో నీటి సంఘాలకు ఎన్నికలు లేకపోవడంతో ఎక్కడికక్కడ కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. వ్యవసాయం దెబ్బతింది. వెంటనే ఎన్నికలు నిర్వహించడంతో పాటు నిధులు కేటాయించాలి. సహకార సంఘాలకు ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. నవంబరు నుంచి మహిళలకు మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తాం. కేంద్రం సహకారంతో హామీలన్నీ అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం,' అని ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చర్చించినట్లు రఘురామ పేర్కొన్నారు.

నేరుగా విత్తే పద్ధతిపై అవగాహన అవసరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఆర్ డాక్టర్ శ్రీనివాస్

మార్టేరు, న్యూస్‌టుడే: దాళ్వాలో రైతులు నేరుగా విత్తే పద్ధతి అవలంబించే విధంగా వారికి అవగాహన కల్పించాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ కోరారు. స్థానిక పరిశోధన స్థానంలో నెలవారీగా జరిగే శిక్షణ, సందర్శన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరుగా విత్తే పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. ప్రధానంగా కూలీల కొరతను అధిగమించవచ్చని తెలిపారు. అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని సూచించారు. పంట పూత దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉందని ఈ సమయంలో మంచు, వర్షం ప్రభావం ఎక్కువగా ఉంటే మానుకాయ తెగులు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కాండం కుళ్లు తెగులు సమస్య సైతం వస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండి తెగులు గుర్తిస్తే తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం డివిజన్‌లో సుమారు నాలుగు వేల ఎకరాల్లో కోతలు పూర్తయినట్లు చెప్పారు. భీమవరం, నరసాపురం డివిజన్లలో 50 శాతం విస్తీర్ణంలో పంట సాగు చేయలేదన్నారు. విస్తరణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంవీ కృష్ణాజీ సమన్వయకర్తగా వ్యవహరించగా శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని విజయరాయిలోని వ్యవసాయ పరిశోధన సంస్థ అధిపతి డాక్టర్ కె.రామమోహనరావు అన్నారు. స్థానిక జిల్లా వనరుల కేంద్రంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యాన శనివారం శిక్షణ, సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఫణికుమార్ తెగుళ్ల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పరిశోధన సంస్థ డాక్టర్ పి.వి.రమణరావు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకురాలు శైలజ, లలిత, సుధ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ నిర్వాహకుడిపై పోక్సో కేసు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని ఓ ప్రైవేటు బాలుర వసతి గృహం నిర్వాహకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు... గ్రామానికి చెందిన మల్లపు వెంకట సుధాకర్ స్థానికంగా ఎంవీఎం బాలుర వసతిగృహం నిర్వహిస్తున్నాడు. ఇక్కడి విద్యార్థులతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం, నగదు వసూలు చేయడం, రాత్రివేళ తన గదికి రప్పించుకొని అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ విషయాన్ని ఎవరికైన చెప్పితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించేవాడు. వసతి గృహంలో ఉంటూ నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు ఇటీవల టీసీలు తీసుకుని స్వగ్రామాలకు వెళ్లిపోయారు. విషయం బయటకు పొక్కడంతో సుధాకర్‌పై తాడేపల్లిగూడెం డీవైఈవో రవీంద్రభారతి, చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ శనివారం పాఠశాలలో విచారణ చేపట్టారు. వసతి గృహం విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వసతి గృహం విద్యార్థులను కైకరం ఎస్సీ బాలుర వసతి గృహానికి తరలించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

21న భీమవరంలో చదరంగం పోటీలు

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: భీమవరం భారతీయ విద్యాభవన్‌లో ఈ నెల 21న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన చదరంగంలో అండర్-14, 17 బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యనిర్వహణాధికారిణి కె.అలివేలు మంగ తెలిపారు. 22న ఏలూరు అల్లూరి సీతారామరాజు మైదానంలో అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అలరించిన ఆటపాటలు
ముగిసిన టెక్రియా 2కే24



విద్యార్థిని నృత్యం



పాటలు పాడుతూ..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఏపీ నిట్ ప్రాంగణంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న టెక్రియా 2కే24 కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు గీతాలాపనతో మైమరపించారు. వీటిని తిలకిస్తున్న తోటి విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవు. కేరింతలతో హోరెత్తించారు. ముగింపు కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటలైనా, పాటలైనా, పాఠాలైనా మనస్సు పెట్టి సాధన చేస్తే విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అవకాశాలను విడిచిపెట్టకుండా ఒడిసిపట్టుకోవాలని తెలిపారు. జీవితంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

21 నుంచి సంస్మరణ వారోత్సవాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. సోమవారం ఉదయం 7.30 గంటలకు మార్కెట్ యార్డు ఆవరణలో వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ కవాతు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించనున్నారు.

నేడు ఏలూరుకు హైకోర్టు జడ్జి రాక

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ సురేశ్‌రెడ్డి ఆదివారం ఏలూరు రానున్నారు. గుంటూరు జిల్లా కాజా నుంచి ఉదయం 7 గంటలకు రోడ్డు మార్గంలో బయల్దేరి 8.30 గంటలకు నగరానికి చేరుకుంటారు. న్యాయస్థానం ప్రాంగణంలో జ్యూడీషియల్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

రేపట్నుంచి మంత్రి నాదెండ్ల పర్యటన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సోమ, మంగళవారాల్లో పర్యటించనున్నారు. 21న మధ్యాహ్నం 3 గంటలకు ద్వారకాతిరుమల చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అక్కడే రాత్రి బస చేసి.. 22న ఉదయం 10 గంటలకు బయల్దేరి ఏలూరు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమవుతారు. 11 నుంచి 12 గంటల మధ్య ఉంగుటూరులో ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు విజయవాడ బయల్దేరి వెళ్తారు.

కాళ్లలో 28.2 మి.మీ. వర్షం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు 4.9 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కాళ్ల మండలంలో 28.2 మి.మీ. వర్షం కురిసింది. ఆకివీడు 24.2, ఉండి 19.8, ఇరగవరం 10, మిగిలిన మండలాల్లో 10 మి.మీ కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

దూరవిద్య కోర్సుల్లో ప్రవేశ గడువు పెంపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం(ఏపీవోఎస్‌ఎస్) దూరవిద్య పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశ గడువును ఈ నెల 25 వరకు పొడిగించినట్లు డీఈవో ఎస్.అబ్రహం తెలిపారు. 29 వరకు రూ.200, 31వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోపు www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్‌లో లేదా ఏపీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేపల మేత వేస్తూ చెరువులో పడి యువకుడి మృతి



సుబ్రహ్మణ్యం (పాత చిత్రం)

కలిదిండి, న్యూస్‌టుడే: చేపలకు మేత వేస్తూ చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన కలిదిండిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కోటకలిదిండికి చెందిన చిట్టూరి రాంబాబు పంచాయతీకి చెందిన చెరువును చేపల పెంపకం నిమిత్తం లీజుకు తీసుకుని సాగు చేసుకుంటున్నారు. శనివారం రాంబాబు పని మీద బయటకు వెళ్లడంతో ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యం(23) మేత వేయడానికి చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తూ పడవ తిరగబడి చెరువులో పడిపోయారు. స్థానికులు చెరువులో దిగి గాలించగా.. అప్పటికే మృతి చెందాడు. సుబ్రహ్మణ్యం ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఈ ఘటనతో రాంబాబు కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

పిడుగుపాటుకు రైతు..

నల్లమాడు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: పిడుగుపాటుకు గురై రైతు మృతి చెందిన ఘటన నల్లమాడు శివారు పందిరెడ్డిగూడెంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కైల ఏడుకొండలు(53) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజువారీగా మేత నిమిత్తం గేదెలను హౌసింగ్ లేఅవుట్ సమీప పొలాల్లోకి తోలుకెళ్లారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఈ క్రమంలో ఏడుకొండలు పక్కనే పిడుగు పడటంతో.. ఆ ధాటికి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు. మృతునికి భార్య సుబ్బలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రైల్వే ప్లాట్‌ఫాంపై జారిపడి వృద్ధుడు..

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైల్వే ప్లాట్‌ఫారంపై జారి పడి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం నగరంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. స్థానిక దక్షిణపువీధికి చెందిన రాజనాల రాము(73) విజయవాడ వెళ్లేందుకు పవరుపేట రైల్వేస్టేషన్‌కొచ్చారు. రెండో ప్లాట్‌ఫాంపై ప్రమాదవశాత్తూ జారి పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రైల్వే ఎస్సై సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భీమవరం
● భీమవరం ● ఉండి

23న ఉద్యోగ మేళా

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కె.సుజాత శనివారం తెలిపారు. ప్రముఖ ప్రైవేటు ఆర్థిక సంస్థల ప్రతినిధులు పాల్గొని ముఖాముఖీల ద్వారా సేల్స్, ట్రైనీ ఎగ్జిక్యూటివ్స్, ప్రొబెషనరీ ఆఫీసర్స్ నియామకాలు చేపడతారని పేర్కొన్నారు. 18-35 ఏళ్ల మధ్య వయసున్న పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని, సంబంధిత సంస్థల నిబంధనల మేరకు ఎంపిక ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కళాశాలలో గానీ, 86885 94244 నంబరులో గానీ సంప్రదించవచ్చన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు

వైభవంగా కల్యాణోత్సవం

ఆకివీడు, న్యూస్‌టుడే: కుసుమ హరనాథ వార్షిక కల్యాణ మహోత్సవాలను ఆకివీడులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం వైభవంగా ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు భజనలు చేశారు. లీలా కల్యాణం ఆదివారం జరుగుతుందని నిర్వాహకుడు హరిదాసు తెలిపారు.

హుండీ ఆదాయం రూ. 83 వేలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ ఆలయంలో హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. ఏడు నెలలకు రూ. 83,141 ఆదాయం వచ్చినట్లు ఈవో జి.ఎన్.సీతారామరాజు తెలిపారు.


వీరవాసరం: పంట కాలువ వద్ద దీపారాధన చేస్తున్న మహిళలు

అట్లతద్ది సందడి

వీరవాసరం, న్యూస్‌టుడే: అట్లతద్ది సందర్భంగా పల్లెల్లో కోలాహలం నెలకొంది. శనివారం తెల్లవారు జామునే మహిళలు భోజనాలు చేసి ఉపవాస దీక్ష ప్రారంభించారు. యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి తోరణాలు కట్టుకుని గౌరీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పంట కాలువల్లో దీపాలు వదిలి చంద్రుడిని చూసిన తరువాత దీక్ష విరమించి ప్రసాదం స్వీకరించారు.

అమ్మవారి ఊరేగింపు

ఆకివీడు, న్యూస్‌టుడే: శరన్నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆకివీడు పరిధి మాదివాడ రాళ్లచెరువు వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారిని శనివారం ప్రత్యేక వాహనంపై కొలువు దీర్చి మేళతాళాలతో వైభవంగా ఊరేగించారు.

శివయ్య దర్శనానికి దారేదీ..!
ఇలా వదిలేస్తే భక్తులకు ఇక్కట్లే

గునుపూడిలోని పంచారామ క్షేత్రమైన సోమేశ్వరాలయానికి వచ్చే ప్రధాన మార్గం దుస్థితిది. జాతీయ రహదారిలో విస్సాకోడేరు వంతెన దిగువ నుంచి చినరంగనిపాలెం, ఎఫ్‌సీఐ గోదాముల మీదుగా ఉన్న ఈ మార్గంలో భారీ గుంతలు ఏర్పడి నీరు నిలిచిపోతోంది. భారీ వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోతే ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయే ప్రమాదముంది.




గతేడాది కార్తిక మాసంలో సోమేశ్వరాలయం ఎదుట పురపాలక సంఘం ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు ఇవి. అప్పటి నుంచి వాటిని ఇక్కడే వదిలేశారు. వీటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తే భక్తులకు ఉపయోగపడతాయి.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే

ఏటా కార్తికమాసంలో పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వరజనార్దన స్వామి ఆలయానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు. ఆది, సోమవారాల్లో అయితే 40 వేలకుపైగా భక్తులు వస్తారని అంచనా. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయకపోతే అవస్థలు తప్పవు. భీమవరం పట్టణ పరిధి, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి చేరుకునే మార్గాలు ప్రస్తుతం అధ్వానంగా ఉన్నాయి. కార్తికమాసంలో ఇతర జిల్లాల నుంచి నిత్యం వందల సంఖ్యలో యాత్రికుల బస్సులు, ప్రైవేటు వాహనాలు వస్తుంటాయి. రహదారులకు తక్షణం మరమ్మతులు చేయించకుంటే భక్తులకు అవస్థలు తప్పవు. ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్లు, ఇతర వసతులు అరకొరగానే ఉన్నాయి.

వర్షాలు తగ్గగానే మరమ్మతులు

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎఫ్‌సీఐ గోదాముల వద్ద రహదారి మరమ్మతులకు రూ. 5 లక్షలు మంజూరయ్యాయి. వర్షాలు తగ్గగానే పనులు చేస్తాం. తాత్కాలిక మరగుదొడ్లను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాం. - డి.రవితేజ, పురపాలక ఏఈ

ఉత్సాహంగా బ్యాడ్మింటన్ పోటీలు


క్రీడాకారులతో నిర్వాహకులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ-కె అంతర కళాశాల బ్యాడ్మింటన్ పోటీలు భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శనివారం ప్రారంభమయ్యాయి. రెండురోజులు పాటు జరిగే ఈ పోటీలను కళాశాల ఉపాధ్యక్షుడు ఎస్‌వీ రంగరాజు ప్రారంభించారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందజేస్తారు. ప్రధానాచార్యుడు మురళీకృష్ణంరాజు, పీడీ పి.సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు పదును పెట్టేలా..!
'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భీమవరంలోని శ్రీవిద్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 'అంతర్జాలం వినియోగంతో లాభ నష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీలో ఎం.శ్రావణి (10వ తరగతి), ఎండీ జువేరియా (8వ తరగతి), జి.జ్యోతికృష్ణ (10వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్, కార్యదర్శి వి.లక్ష్మీభవాని బహుమతులు అందజేశారు.


పాల్గొన్న విద్యార్థులు



విజేతలతో పాఠశాల ప్రతినిధులు

అభ్యసన పుస్తకాల పంపిణీ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలోని ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు జూనియర్ అసిస్టెంట్ బోను దుర్గాప్రసాద్ సమకూర్చిన అధ్యయన పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను పూర్వ విద్యార్థులు శనివారం అందజేశారు. ప్రధానోపాధ్యాయిని రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1992-93 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు పాల్గొని రూ.30 వేల విలువైన ప్రోత్సాహకాలు అందించారు.

పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యం

దిర్సుమర్రు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: పల్లెల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా భీమవరం మండలం దిర్సుమర్రు, దెయ్యాలతిప్ప గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అయిదేళ్ల పాలనలో రోడ్ల నిర్మాణాలను పట్టించుకోలేదని ఆరోపించారు. దశల వారీగా అన్ని రహదారులను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కవురు పృథ్వీశంకర్, జనసేన మండల అధ్యక్షుడు ఎం.శ్రీనివాసు, సర్పంచి కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ఉపాధి పనులపై తీర్మానాలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ పూర్తిస్థాయిలో పనులు కల్పించేలా అధికారులు కృషి చేయాలని గొరగనమూడి సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభను శనివారం నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన పనులపై చర్చించి తీర్మానాలు చేశారు.

మహదేవపట్నం, చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: మహదేవపట్నం, చిలుకూరు గ్రామాల్లో సర్పంచులు పనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి, ముదునూరి వెంకట సోమరాజుల అధ్యక్షతన శనివారం ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. పంట బోదెలు, డ్రెయిన్లలో తూడు, గుర్రపుడెక్క తొలగింపు, ప్రభుత్వం నిర్దేశించిన ఇతర పనులకు అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని కోరారు.

విద్యా వ్యవస్థను చక్కదిద్దుతాం

పాలకోడేరు, న్యూస్‌టుడే: అయిదేళ్ల వైకాపా పాలనలో విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు విమర్శించారు. తరగతుల విలీనంతో దూర ప్రాంతాలకు వెళ్లలేక అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేశారని తెలిపారు. ఈ పరిస్థితి కారణంగా 117 జీవోను రద్దు చేయాలని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. వేండ్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని ఆయన శనివారం ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థను చక్కదిద్దేందుకు ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల పాఠశాలల అభివృద్ధికి రూ.100 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన 54 మంది విద్యార్థినులకు ఎమ్మెల్యే రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకం అందజేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, మాజీ ఎంపీపీ పాలా చలపతి, సర్పంచి కడలి నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


తరగతి గదులను ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

ఆకివీడు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా దుంపగడప, సిద్దాపురం, కోళ్లగుంట గ్రామాల్లో పలు అంతర్గత రహదారులు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలకు ఆయన శనివారం భూమి పూజచేశారు. తెదేపా మండల అధ్యక్షుడు మోటుపల్లి రామవరప్రసాద్, సర్పంచులు ఎం.విశ్వేశ్వరరావు, చిట్టిబాబు, భూపతిరాజు తిమ్మరాజు, పి.శ్రీనివాసరాజు, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినవి

నా క్లయింటు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, రాయలం గ్రామ కాపురస్తుడు వాస్కూరి సూర్యనారాయణ గారి కుమారుడు హనుమంతరావు వీరి భార్య నీలావతి ఇరువురికి కలిపి భీమవరం మండలం రాయలం గ్రామంలోని రెవెన్యూ సర్వే నెంబరు 20/16రులో 72.6 చ.గ.ల స్థలము కలదు. సదరు ఆస్తికి సంబంధించిన డి.డి. 29-07-2010న సం. తేదీనాటి 3752/2010వ నం ఒరిజినల్ లింక్ దస్తావేజును నా క్లయింటు డి.డి. 08-10-2024న సం. తేదీన ... [illegible] ... పోగొట్టుకున్నారు. ... [illegible] ... ఎవరికైనా దొరికినచో ఈ దిగువన తెల్పిన అడ్రస్‌కు అందించవలసినదిగా కోరుచున్నాను. అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

సం/- యు.వి.వెంకన్న, M.A., B.L.
తేది. 19-10-2024 అడ్వకేట్, భీమవరం, సెల్: 90324 85408

అంచుల్లో ముప్పు



వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం- బాలేపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి అంచులు ఇలా కుంగిపోయి ప్రమాదకరంగా మారాయి. వీరవాసరం పశ్చిమ పంట కాలువ వెంబడి ఉన్న ఈ రహదారి పలు చోట్ల కుంగిపోయింది. కాలువ వెంబడి రక్షణ గోడ నిర్మించాలని కొన్నేళ్లుగా స్థానికులు కోరుతున్నా ఆ దిశగా అడుగులు పడలేదు. నిత్యం వందల సంఖ్యలో వాహన చోదకులు ఈ మార్గంలో బాలేపల్లి, మెంటేపూడి, దూసనపూడి గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థులను తరలించే బస్సులు, ఆటోలు ప్రయాణిస్తుంటాయి. ఎలాంటి ప్రమాదం జరగకముందే రహదారి అంచులకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మరమ్మతులకు అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపినట్లు ఆర్‌అండ్‌బీ ఇన్‌ఛార్జి ఏఈ డీఎస్‌ఎన్ మూర్తి తెలిపారు.

చెత్త సేకరణకు ఇక్కట్లు


రహదారుల పక్కన వ్యర్థాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణకు ఆటంకాలు ఏర్పడ్డాయి. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో క్లాప్ వాహన చోదకులు కొద్ది రోజులుగా విధులు బహిష్కరించారు. చెత్త తీసుకెళ్లే సిబ్బంది రాకపోవడంతో నివాసితులు వ్యర్థాలను రహదారుల పక్కన వేస్తున్నారు. వర్షాలకు తోడు ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో పరిసరాలు అధ్వానంగా మారి దుర్వాసన వస్తోంది. ఈ అంశంపై పురపాలక సహాయ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. చెత్త సేకరణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. తోపుడు బండ్ల ద్వారా ఇళ్ల నుంచి చెత్త సేకరించి 14 ట్రాక్టర్ల ద్వారా డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నామన్నారు.

ముంచెత్తిన జడివాన

వీరవాసరం, విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: వీరవాసరం, పాలకోడేరు, భీమవరం పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వాతావరణం మేఘావృతమై పలుమార్లు వర్షం కురిసింది. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత మార్గాలు జలమయమయ్యాయి. వీరవాసరం, విస్సాకోడేరు, పెన్నాడ ప్రాంతాల్లో జాతీయ రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విస్సాకోడేరు, గొరగనమూడి, పెన్నాడ, మోగల్లు, శృంగవృక్షం గ్రామాల్లోని పలు కాలనీల్లో రెండు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. జాతీయ రహదారిపై పలుచోట్ల భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు.


వీరవాసరం: జాతీయ రహదారిపై నిలిచిన నీరు


గొరగనమూడిలో..

గరగపర్రు వివాదం కొలిక్కి

పాలకోడేరు, న్యూస్‌టుడే: గరగపర్రులో ఎస్సీ, ముస్లిం వర్గాల మధ్య నెలకొన్న శ్మశాన వాటిక స్థల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టారు. తహసీల్దారు కార్యాలయంలో ఇరు వర్గాల పెద్దలతో అధికారులు శనివారం చర్చలు జరిపారు. ముందుగా ఆక్రమణలు తొలగించి సర్వే చేయాలని నిర్ణయించారు. అనంతరం మరోసారి సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకునేందుకు ఇరు వర్గాల పెద్దలు అంగీకరించారు. ఇక్కడే హిందూ శ్మశాన వాటికకు కొంత స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తహసీల్దారు ఎన్‌బీ విజయలక్ష్మి, ఎంపీడీవో వి.రెడ్డియ్య, ఈవోపీఆర్డీ రామప్రసాద్, ఎస్సై రవివర్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	వేట్టయన్
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	దేవర
కిషోర్ స్క్రీన్ 1	విశ్వం
కిషోర్ స్క్రీన్ 2	ఇద్దరు
నటరాజ్	జనక అయితే గనక
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	వేట్టయన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సత్యం సుందరం
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	శ్వాగ్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	దేవర
విజయలక్ష్మి స్క్రీన్ 1	మార్టిన్
మహాలక్ష్మి స్క్రీన్ 2	కల్లు కాంపౌండ్

సీసీ రహదారి నిర్మాణానికి నిధులు

చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: చిలుకూరు బీసీ కాలనీలో రెండో వీధిలో సీసీ రహదారి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరైనట్లు కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఆ ప్రాంతాన్ని సర్పంచి ముదునూరి వెంకట సోమరాజు, తెలుగు యువత మండల అధ్యక్షుడు రుద్రరాజు దుర్గరాజు, నాయకుడు ఇందుకూరి నవీన్‌వర్మ తదితరులు శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు కేటాయించారని తెలిపారు.

23న రక్తదాన శిబిరం

గునుపూడి, న్యూస్‌టుడే: సినీ కథానాయకుడు ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా భీమవరంలో ఈ నెల 23న మెగా రక్తదాన శిబిరం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జబర్దస్త్ ప్రకాశ్, ప్రసన్న సాహో తెలిపారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది తమ కార్యక్రమాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాతావరణ మార్పుల కారణంగా సెలబ్రిటీ షోను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

చిత్తడిలా చేలు..!



భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం పట్టణ పరిధిలో కొవ్వాడ రహదారి వెంబడి ఉన్న వరి చేలు ఇవి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి నాట్లు వేశాక భారీ వర్షాలు పడటంతో ముంపు బారిన పడ్డాయి. తేరుకుంటున్న దశలో మళ్లీ వర్షాల కారణంగా ఈ ప్రాంతమంతా చిత్తడిలా మారిపోయింది. చేసేదేమీ లేక ఇక్కడి రైతులు సాగును విరమించుకున్నారు. ప్రారంభంలో వేసిన నాట్లలో కొన్ని దుబ్బులుగా పెరిగి కంకులు వచ్చాయి. మిగిలిన ప్రాంతమంతా ఒక రకమైన తూడు పెరిగిపోయింది.

రీ-సర్వేలో అన్నీ లోపాలే..!

సిద్దాపురం (ఆకివీడు), న్యూస్‌టుడే: 'గత ప్రభుత్వ హయాంలో హడావుడిగా చేసిన భూ రీ-సర్వేలో అన్నీ లోపాలే.. అప్పట్లోనే ఆ ప్రక్రియను వ్యతిరేకించాం. పూర్వం నుంచి ఉన్న రెవెన్యూ దస్త్రాల ఆధారంగానే రీ-సర్వే చేయించాలి.' అని పలువురు రైతులు గ్రామ సభలో అధికారులకు విన్నవించారు. ఆకివీడు మండలం సిద్దాపురంలోని గ్రామ సచివాలయం వద్ద భూ రీ-సర్వే గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రీ-సర్వేలో లోపాల సవరణ, భూముల వ్యత్యాసాలకు సంబంధించి వివాదాల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సభలు నిర్వహిస్తుందని వివరించారు. అనంతరం వివిధ సమస్యలపై రైతుల నుంచి 35 అర్జీలు అందినట్లు తహసీల్దారు వెంకటేశ్వరరావు తెలిపారు. సర్పంచి చిట్టిబాబు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గొరగనమూడిలో రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

ఉండి, పాలకోడేరు, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం మండలం కొవ్వాడ, ఉండి మండలం పెదపుల్లేరు, చినపుల్లేరు, పాలకోడేరు మండలం గొరగనమూడి పంచాయతీల్లో శనివారం నిర్వహించిన గ్రామ సభల్లో అధికారులు పాల్గొని రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండలం మత్స్యపురిపాలెంలో నిర్వహించిన గ్రామ సభలో 28 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

కొమరాడ, అనాకోడేరు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ఆవు పొడవడంతో గాయపడి చికిత్స పొందుతున్న కర్నాటి శ్రీను(48) మృతి చెందినట్లు భీమవరం గ్రామీణ ఎస్సై వీర్రాజు శనివారం రాత్రి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఈ నెల 17న భీమవరం వచ్చిన శ్రీను స్వగ్రామానికి వెళ్తుండగా మార్గం మధ్యలో ఆవు పొడిచింది. తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామును మృతి చెందారు. దీనిపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

క్రీడలతో సమగ్ర వికాసం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని త్యాగరాజ భవనంలో సెకండ్ ర్యాంకింగ్ చదరంగం పోటీలు శనివారం జరిగాయి. పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా అరసవల్లి ఈశ్వరమ్మ, వీరవెంకటాచారి ఛారిటబుల్ ట్రస్టు, ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం కమిటీ ప్రతినిధులు కృషి చేయడం అభినందనీయన్నారు.

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు ఎంపిక

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ టౌన్‌హాల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్ 14, 17 లాన్ టెన్నిస్ బాలబాలికల పోటీలకు శనివారం ఎంపిక జరిగింది. అండర్ 14 బాలుర విభాగంలో వి.భువన్‌దీరజ్, ఐ.దుర్గాశ్రీ అఖిల్, సీహెచ్ సాయిహర్ష, బి.దీపేంద్ర, మారుతి, టి.రిషిక్, అండర్ 14 బాలికల విభాగంలో ఎన్.లేఖ్యశ్రీ, జి.ఎస్.ఏంజిల్‌లు ఎంపికయ్యారన్నారు. కాకినాడలో ఈనెల 28, 29, 30 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఎస్.మల్లేశ్వరరావు తెలిపారు. టౌన్‌హాల్ కార్యదర్శి ముచ్చర్ల ఆదినారాయణ, అరవింద్, కల్యాణ్ కుమార్‌లు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో టౌన్‌హాలు సభ్యులు

దోమలు నివారించాలి

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలంలోని కొడమంచిలి, పెనుమంచిలి తదితర గ్రామాల్లో శనివారం సీపీఎం గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దోమలు పెరిగి జ్వరాలు వ్యాపిస్తున్నాయని, నివారణ చర్యలు చేపట్టాలని, రహదారులు నిర్మించాలని తీర్మానం చేశారు. కె.గోపాలన్, బి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.



కొడమంచిలిలో సీపీఎం నాయకుల నిరసన



సిబ్బందితో మాట్లాడుతున్న అశోక్ కుమార్

గ్రామీణ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐజీ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం గ్రామీణ పోలీసు స్టేషన్‌ను ఐజీ జీవీజీ అశోక్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. వివిధ కేసుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ తదితరులున్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: పాలకొల్లు వీవర్స్ కాలనీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందించిన గుర్తింపు కార్డులు, పెన్నులు, పెన్సిళ్లు ఎంఈవో శర్మ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర, విన్నకోట గోపి, చందు, ప్రధానోపాధ్యాయుడు భవానీ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

అన్న సమారాధన

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం గ్రామీణ మండలం చినలంకలో దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం అన్న సమారాధన చేశారు. దీనికి హాజరైన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రజలకు ఆహార వడ్డనలో పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే నాయకర్

కూతు పెట్టి.. పతకం పట్టి..

బాలికల ప్రతిభ

పెనుగొండ గ్రామీణ, మార్టేరు, న్యూస్‌టుడే

చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు సిద్ధాంతం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు. సామాన్య కుటుంబంలో పుట్టిన వీరంతా విద్యతో పాటు కబడ్డీలో విజయబావుటా ఎగురవేస్తున్నారు. నిరంతరం మెలకువలు నేర్చుకుంటూ నైపుణ్యంతో తమ లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు. పాఠశాలల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటి ఉన్నత స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పీఈటీ గాయత్రీ దేవి ఆధ్వర్యంలో తర్ఫీదు పొందుతున్న వీరి ప్రతిభ చూసిన వారంతా ఔరా అంటున్నారు. ఈ క్రీడాకారుల ప్రతిభ, లక్ష్యాలపై వారి మాటల్లోనే..





గ్రామానికి మంచి పేరు తీసుకొస్తా

క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించాలన్న లక్ష్యంగా సాధన చేస్తున్నా. పీఈటీ ఇస్తున్న సూచనలు, సలహాలతో కబడ్డీతో పాటు ఇతర క్రీడల్లో రాణిస్తున్నా. కబడ్డీలో ప్రతిభ చూపి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తా. -ఎం. భాను



మరిన్ని విజయాలు సాధిస్తా....

చదువు, క్రీడలకు సమ ప్రాధాన్యమిచ్చి రాణించాలన్నదే నా ఆశ. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా. ఇటీవల జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించా. ఈ పోటీల్లో మరింతగా రాణించి అందరికీ ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తా. - కె. హర్షిత వల్లి, 8వ తరగతి



తక్కువ సమయంలో...

తొలిసారి కబడ్డీ పోటీలకు హాజరయ్యా. ఇందులో మా జట్టు చక్కటి ప్రతిభ చాటి అందరి మన్ననలు అందుకున్నా. ఉపాధ్యాయులు, తాపీ పనిచేసే తండ్రి తాతారావు ప్రోత్సాహం అందిస్తున్నారు. చదువులో రాణించి క్రీడా కోటాలో పోలీసు అధికారి కావాలన్నదే నా లక్ష్యం. - కె. వైష్ణవి, 8వ తరగతి



డాక్టర్ కావాలన్నదే నా కల

కబడ్డీ అంటే ఎంతో ఇష్టం.. ఇటు క్రీడలకు సమయం కేటాయించి వైద్యురాలిని కావాలన్న నా కల సాకారం చేసుకునేందుకు కష్టపడుతున్నా. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాం. తల్లిదండ్రులు శ్రీను, నళిని ప్రోత్సాహంతో ముందుకు వెళ్తున్నా. నిత్యం ఆటలు ఆడటంవల్ల మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటుంది. -ఎస్.రేష్మ, 8వ తరగతి

పెనుగొండ, న్యూస్‌టుడే

సమస్య: చెరుకువాడ జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో చెత్త పేరుకుపోయి దుర్గంధంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలి.
- కె.చక్రపాణి, చెరుకువాడ

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను తొలగిస్తాం.
- టి.రత్నాకరరావు, పంచాయతీ కార్యదర్శి, పెనుగొండ

నరసాపురం, న్యూస్‌టుడే

సమస్య: పట్టణంలోని టేలరు హైస్కూలు ప్రాంగణంలో నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు విపరీతంగా పెరిగి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాం. **- నెక్కంటి వెంకట్రామయ్య చౌదరి**

సమాధానం: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా. **- ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్, నరసాపురం**

పాదుల తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కె.బేతపూడిలోని అంగన్‌వాడీ కేంద్రం పైకప్పును పాదులు కమ్మేశాయి. ఈ సమస్యపై ఈ నెల 18న శుక్రవారం 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైంది. దానికి పంచాయతీ విస్తరణాధికారి నాగేంద్రకుమార్ స్పందించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించడంతో పాదులు తొలగించారు. సమస్య పరిష్కారం కావడంతో అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెట్ల కొమ్మలు.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మసీదు సెంటర్‌లో వర్షం వచ్చినప్పుడు చెట్ల కొమ్మలు రాజుకొని మంటలు వస్తున్నాయని స్థానికులు 'ఈనాడు' నిర్వహిస్తున్న 'మేమున్నాం మీకు తోడుగా..'కు చెప్పగా ఈనెల 19వ తేదీన ప్రచురితమైంది. దీనికి పట్టణ విద్యుత్తు ఏఈ బాబ్జీ స్పందించి సిబ్బందితో చెట్ల కొమ్మలను తొలగించారు.

వెలిగిన వీధి దీపాలు.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ రాజగూడెం సచివాలయం సమీపంలో మూడు వీధి దీపాలు వెలగక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వైనంపై ఈ నెల 18న 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పెనుగొండ సర్పంచి నక్కా శ్యామలా సోని, పంచాయతీ కార్యదర్శి టి.రత్నాకరరావు స్పందించారు. సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. దీంతో స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి: మంత్రి

పోడూరు, న్యూస్‌టుడే: పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు, మట్టపర్రు గ్రామాల్లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రహదారులు, కాలువల నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే పల్లెల రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు. కేవలం ఏడు రోజుల్లో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల్లో రూ.4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాసు సిలిండర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, డ్వామా పీడీ అప్పారావు, ఎంపీపీ సుమంగళి, సర్పంచులు మహాలక్ష్మి, శ్రీను, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అద్దేపల్లి జీవితం స్ఫూర్తిదాయకం.. పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళాశాల ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 125వ జయంతి ఉత్సవ వేడుకలు శనివారం జరిగాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జ్యోతి వెలిగించి అద్దేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించగా పలువురు యువకులు రక్తదానం చేశారు. సభలో మంత్రి మాట్లాడుతూ సత్యనారాయణమూర్తి పోరాట స్ఫూర్తి, దాతృత్వ సేవలు, త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన త్యాగాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే జయంతి వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. 13 మంది ఆర్యవైశ్య ప్రముఖులకు మంత్రి రామానాయుడు సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు జీవీ, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, అద్దేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జిన్నూరులో శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన నిమ్మల

రామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు శనివారం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ భీమవరం అధికారి వర్ధినీడి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో లెక్కింపు జరిగినట్లు ఈవో ముత్యాల శ్రీనివాసరావు తెలిపారు. 7 నెలలకు రూ.20,69,703 వచ్చిందన్నారు. బంగారం 24 గ్రాములు, వెండి 250 గ్రాములు, రెండు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు తెలిపారు.



వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మాముడూరు, మార్టేరు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తులసి దళాలు, పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. మార్టేరులోని స్వామి వారిని అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

స్వామివారికి విశేష అలంకరణ.. నరసాపురం, న్యూస్‌టుడే: వేములదీవి పడమరలోని వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం విశేష అలంకరణ చేశారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన చేశారు.

మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం గోరింటాడలో కొత్తగా మంజూరైన మద్యం దుకాణం ఇళ్ల మధ్య ఏర్పాటు చేయడంతో మహిళలు, స్థానికులు శనివారం ఆందోళనకు దిగారు. అక్కడ నుంచి మరో చోటకు మార్చాలన్నారు.

వర్షానికి రోడ్డెక్కుతున్న కాలువ నీరు

ఆచంట, న్యూస్‌టుడే: విస్తీర్ణం, జనాభాలోనూ మున్సిపాలిటీ స్థాయిలో ఉన్న నియోజకవర్గ కేంద్రం ఆచంటను అయిదేళ్ల పాటు వైకాపా ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా వదిలేసింది. ఆచంటలో గృహ వినియోగదారుల వాడకం నీరు వెళ్లడానికి రెండు తూర్పు, దక్షిణం ప్రధాన కాలువలు ఉన్నాయి. వాటి ద్వారానే గ్రామంలో మురుగు వెళ్లాల్సి ఉంది. కాలువ పూడి పోయినా ప్రక్షాళన చేయలేదు. రూ.కోటిన్నరతో ప్రతిపాదనలు చేసినా పైసా ఖర్చు చేయలేదు. వీధి కాలువలు పొంగి మురుగు నీరు రోడ్ల పైకి వస్తోంది. ప్రధాన రోడ్లను దాటి వెళ్లాల్సిన వీధి రోడ్లకు పెట్టిన తూరలు కొన్ని పగిలిపోగా, మరికొన్ని పూడి పోయాయి. ఐదేళ్లలో ఒక్క రోడ్డుకు కూడా కల్వర్టు నిర్మించ లేదు. కొద్దిపాటి వర్షానికే ఆచంటలో పారిశుద్ధ్యం క్షీణిస్తోంది. దీనిపై ఆచంట పంచాయతీ కార్యదర్శి నాగబాబును ప్రశ్నించగా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో తాత్కాలికంగా పూడిక తొలగిస్తున్నామని అన్నారు.



ఆచంట రామేశ్వరస్వామి ఆలయం వద్ద రోడ్డుపై ఇలా..

ప్రమాదం జరిగితేనే పట్టించుకోరా ?

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికలు, తీగలకు పలు చోట్ల పిచ్చి మొక్కలు పెరిగి పాదులు ఎగబాకి ప్రమాదకరంగా తయారయ్యాయి. పాలకొల్లు బ్రాడీపేటలోని లారీ స్టాండ్ వద్ద గల విద్యుత్తు నియంత్రికల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి తీగలు స్తంభానికి అల్లుకున్నాయి. దీని కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడి ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ విద్యుత్తుశాఖ ఏఈ బాబ్జీని సంప్రదించగా పరిశీలించి మొక్కలు, పాదులను తొలగిస్తామని తెలిపారు.



లారీ స్టాండ్ నియంత్రిక వద్ద పిచ్చి మొక్కలు, పాదులు

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం గ్రామీణమండలం తూర్పుతాళ్లు, ఎల్‌బీచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఎల్బీచర్ల పాఠశాలలో వరుసగా 1, 2, 3, స్థానాల్లో నిలిచిన బాలం కోమలి, బొక్కా అనుశ్రావ్య, కడలి నాగ రిషిత, తూర్పుతాళ్ల పాఠశాలలో టి.సమంత, డి.నాగేశ్వరి, చామకూరి జోత్స్నలు ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో బహుమతులు అందించారు.



ఎల్‌బీచర్ల : ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



బహుమతి అందుకున్న తూర్పుతాళ్లు బాలికలు

అవి ఇవి అన్నీ

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు.. పోడూరు, న్యూస్‌టుడే: సర్వే సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సయ్యద్ మౌలాన్ ఫాజిల్ కోరారు. రీ సర్వే జరిగిన జగన్నాథపురంలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో 12 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రీ సర్వే నిర్వహించిన గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించి రైతులకు మేలు చేసేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి కోరారు. చిట్టవరం రైతు సేవా కేంద్రం వద్ద శనివారం గ్రామ సర్పంచి తాడి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆమె రైతులనుద్దేశించి మాట్లాడారు. రీ సర్వే సందర్భంగా సంతృప్తి చెందని వారు, చేపల చెరువులు, అన్నదమ్ముల ఆస్తుల మ్యుటేషన్ సమస్యలు పరిశీలించి ఎవరి డాక్యుమెంట్ వారికి వర్తించేలా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఆర్‌ఐ మిరియాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల రీ సర్వేలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి.అనితా కుమారి తెలిపారు. శనివారం కొఠాలపర్రు, తామరాడ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన రీ సర్వే గ్రామ సభల్లో ఆమె మాట్లాడుతూ కొఠాలపర్రులో 16, తామరాడలో 11 అర్జీలు వచ్చాయన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్ గ్రామంలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొప్పర్రు పశు వైద్యాధికారి డాక్టర్ ఇంజేటి సురేంద్ర, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో 800 జీవాలకు నట్టల నివారణ మందు పట్టినట్లు సురేంద్ర తెలిపారు.

నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కాళీపట్నం పడమరలో పశు వైద్యాధికారి జి.నీలిమ ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది మేకలు, గొర్రెలకు శనివారం నట్టల నివారణ ఔషధాలు వేశారు. ఇంకా వేయించని పోషకులు వెంటనే తమను సంప్రదించి వాటికి ఆ ఔషధాలు వేయించాలని నీలిమ సూచించారు.



సంఘ నాయకులతో మాట్లాడుతున్న కమిషనర్ అంజయ్య

పారిశుద్ధ్యం మెరుగుకు సహకరించాలి

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు సహకరించాలని పురపాలక సంఘ కమిషనర్ ఎం.అంజయ్య కోరారు. ఆయన శనివారం వివిధ వర్తక సంఘ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సాయంత్రం సమయంలో పారిశుద్ధ్య కార్మికులు వచ్చిన సమయంలో చెత్త వారికి అందించాలని ఆయన సూచించారు.

సీపీఎం నిరసన

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్తు భారం మోపే ప్రయత్నాలను విరమించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కె.సుబ్బరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రాహ్మణచెర్వులో ఆ పార్టీ ఆధ్వర్యాన శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా అట్లతద్ది వేడుకలు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: అట్లతద్ది పండగ పురస్కరించుకుని మండలంలోని సిద్ధాంతం, ములపర్రు, ఇలపర్రు, నడిపూడి, చినమల్లం తదితర గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. కాలువ రేవుల వద్ద అట్ల తద్ది హడావుడి అంతా ఇంత కాదు. ముత్తయిదువులు తెల్లవారు జామున లేచి నీళ్లు కూడా తాగకుండా ఉపవాసం ఉండి తద్ది వాయినాలు తీర్చుకుని సాయంత్రం కాలవ రేవుల వద్దకు వెళ్లి గౌరీదేవికి పూజలు చేశారు. అనంతరం గోమాతను పూజించి అక్కడక్కడ ఏర్పాటు చేసిన ఉయ్యాలలో సరదాగా ఊగుతూ గడిపారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం అట్ల తద్ది సందడి నెలకొంది. కొత్తగా వివాహమైన మహిళలు భక్తి శ్రద్ధలతో వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆచంటతో పాటు కొడమంచిలి, వల్లూరు, పెనుమంచిలి, వేమవరం తదితర ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి.

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: అట్లతద్ది పండగను మహిళలు భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. పాలకొల్లులో పలు నివాసాల్లో గౌరీదేవి ప్రతిమను ఉంచి పూజలు చేసుకున్నారు. కాలువల వద్దకు వెళ్లి పసుపు, కుంకుమ, పూలు వదిలి గంగమ్మకు హారతులు ఇచ్చారు. గోవులకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి ఆహారం పెట్టారు. గౌరీ దేవికి పూజలు చేసి అట్లు వాయినాలు ముత్తయిదువులకు ఇచ్చారు.



సిద్ధాంతం కాలువ రేవుల వద్ద పూజలు చేస్తున్న మహిళలు

భారీ వర్షం.. రహదారులు జలమయం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలంలో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ భారీ వర్షం కురిసింది. ఆచంటలోని గుంతల రోడ్లు జలమయమయ్యాయి. గోతులు లోతుగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆచంటతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జగన్ కాలనీల రోడ్లపై వర్షం నీరు నిలిచి పోయింది. ఇప్పటికే తెగుళ్ల బారిన పడిన వరి చేలకు వర్షం మరింత నష్టం కలిగిస్తుందని రైతులు నిరాశ వ్యక్తం చేశారు.



వర్షానికి ఆచంటలో రోడ్డుపై నీరు



గుర్రపు బండ్ల స్టాండు వద్ద ఇలా..

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని కాల్వల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కాలువల్లో మురుగు, వాన నీరు సక్రమంగా ప్రవహించేందుకు అవకాశం లేదు. కొద్దిపాటి వర్షానికే రహదారులపై మోకాలి లోతున నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం కురిసిన వర్షానికి గుర్రపు బండ్ల స్టాండు, అన్నపూర్ణ థియేటర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వర్షం నీరు నిలిచింది. సమస్యను 'న్యూస్‌టుడే' పురపాలక సంఘ కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు.

వ్యత్యాసాలుంటే దరఖాస్తు చేయాలి: ఆర్డీవో

యలమంచిలి, న్యూస్‌టుడే: విస్తీర్ణంలో వ్యత్యాసాలున్నా, ఉమ్మడి ఆస్తి సబ్ డివిజన్ చేయాల్సి ఉన్నా ఈ నెలాఖరు లోపు తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని నరసాపురం ఆర్డీవో దాసి రాజు రైతులకు సూచించారు. యలమంచిలి మండలం శిరగాలపల్లిలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. రైతుల సమస్యలను విన్న ఆయన వాటి పరిష్కారానికి ఉన్న మార్గాలను వివరించారు.



శిరగాలపల్లిలో అర్జీ స్వీకరిస్తున్న దాసిరాజు

నిబంధనల మేరకే దుకాణాలకు అనుమతి.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకే దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తామని ఆర్డీవో దాసి రాజు అన్నారు. సరిపల్లి శివారు చిన మామిడిపల్లి కాలనీ సమీపంలోని లే అవుట్‌లో ఏర్పాటు చేస్తున్నబాణసంచా దుకాణ ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు.

రహదారి అభివృద్ధి చేయాలని వినతి.. నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి పెరవలి వరకు రహదారిని వెంటనే బాగు చేయాలని ఆర్డీవో దాసి రాజుకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నెక్కంటి క్రాంతికుమార్ వినతి పత్రం అందించారు.

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన



తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ 205, 206 కేంద్రాల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త పరమేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ నరసింహరాజు బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు, బాలికల హక్కులు తదితర అంశాలపై విద్యార్థినులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

సుప్రభాతంతో స్వామివారికి మేల్కొలుపు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈడూరు, అత్తిలి గ్రామాల్లో కొలువైన భూ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు, సత్యనారాయణాచార్యులు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి పూజాదికాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



విశేష అలంకరణలో వరాల వేంకటేశ్వరుడు

మేమున్నాం.. మీకు తోడుగా..

తాడేపల్లిగూడెం	: 79950 67078
పెంటపాడు	: 79939 36123
తణుకు గ్రామీణ	: 85558 50851
అత్తిలి	: 91548 46774

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే

సమస్య: యాగర్లపల్లి బీసీ హాస్టల్ రోడ్డులో చెత్త పేరుకుని రహదారిలోకి వస్తోంది - **నారాయణ, స్థానికుడు.**

సమాధానం: పరిశీలించి చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం. - **సోమేశ్వరరావు,శానిటరి ఇన్‌స్పెక్టర్.**

సమస్య: తాడేపల్లిగూడెం పట్టణం సుబ్బారావుపేటలోని ముత్తుకుమిల్లివారి వీధిలో రహదారిలో మురుగు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **సంతోష్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి రహదారిలో మురుగు సాఫీగా సాగేలా చర్యలు చేపడతాం. - **శ్రీమన్నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పెంటపాడు, న్యూస్‌టుడే

సమస్య : పెంటపాడు బీసీకాలనీలో డ్రెయిన్లు వ్యర్థాలతో నిండి మురుగు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. వర్షం కురిస్తే నీరంతా రోడ్లపైనే ఉంటోంది. - **రాజు, స్థానికుడు.**

సమాధానం : పూడిక తొలగిస్తాం. - **బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి.**

సమస్య : యానాలపల్లిలో ఆర్‌అండ్‌బీ రహదారి వెంబడి చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. - **శ్రీను, స్థానికుడు.**

సమాధానం : చెత్త కుప్పలను తొలగించి శుభ్రం చేయిస్తాం. - **గోకా ఛాయావతి, సర్పంచి**

ప్రణాళికతో పట్టణాభివృద్ధికి బాటలు

'న్యూస్‌టుడే'తో కమిషనర్ రామ్‌కుమార్



తణుకుగ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ రూపురేఖలు మార్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, డ్రెయిన్లు, రోడ్ల పరిస్థితులను మెరుగుపర్చేందుకు, అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించి పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు పలు అంశాలపై ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఆయన మాటల్లో..

రహదారులు, డ్రెయిన్లను బాగు చేస్తాం

పట్టణంలో పారిశుద్ధ్యం క్షీణించింది. ప్రాధాన్యత ప్రకారం సరిచేసుకుంటూ వస్తున్నాం. పలు చోట్ల వర్షానికి నీరు నిలిచిపోతోంది. పల్లంగా ఉన్న డ్రెయిన్లు, రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వాటిని గుర్తించాం. నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాం. త్వరలో పూర్తి చేస్తాం.

ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణానికి కసరత్తు

పట్టణంలో మురుగు నీటిని పంట కాలువల్లోకి మళ్లిస్తున్నారు. ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణానికి స్థలం కేటాయించాం. త్వరలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

అక్రమణలను సహించం

డ్రెయిన్లు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. మరికొందరు భవన యజమానులు పలువురు అద్దెలకు ఇస్తున్నారు ఎటువంటి ఆక్రమణనైనా సరే సహించం. ఇటీవల స్రీ సమాజం రోడ్డులోని ఆక్రమణలను తొలిగించాం. ఇదే తరహాలో పట్టణంలో ఉన్న ఆక్రమణలను తొలిగిస్తాం.

పశువుల యజమానులకు నోటీసులు

పట్టణంలో రహదారులపై ఆవులు విచ్చలవిడిగా తిరిగి ట్రాఫిక్ అంతరాయానికి, ప్రమాదాలకు కారణమవుతున్నాయి. యజమానులకు నోటీసులిచ్చి హెచ్చరించాం. ఇప్పటి వరకు 80 ఆవులను గోశాలకు తరలించాం ఇది నిరంతర ప్రక్రియ. వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసేందుకు ప్రైవేటు ఏజన్సీతో మాట్లాడాం.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి భవనాలు, అపార్టుమెంట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవు. అక్రమ కట్టడాలు గుర్తిస్తాం నిబంధలను పాటించని వారు ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవు.

భక్తిశ్రద్ధలతో అట్లతద్ది



అత్తిలిలో గోమాతకు పూజలు చేస్తున్న మహిళలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అట్లతద్దిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు గౌరీదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం గోమాతకు పూజలు చేసి, కాలువలో పసుపు, కుంకుమ సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు దేవాలయాల్లో పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సదుపాయాలపై ఆరా



వివరాలు అడిగి తెలుసుకుంటున్న న్యాయమూర్తి సత్యవతి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి శనివారం తణుకు సబ్‌జైలును సందర్శించారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలకు అందిస్తున్న ఆహారం, వసతి, వైద్య సదుపాయాలు, వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్థోమత లేనివారికి న్యాయవాదిని ఉచితంగా ఏర్పాటు చేస్తామని వివరించారు. శిక్షపడిన వారి కేసులు అప్పీల్ చేసుకునేందుకు కూడా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

జీవో 117 రద్దు హర్షణీయం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యాశాఖలో తీవ్ర అభ్యంతరకరమైన జీవో 117ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయటంపై ఏపీటీఎఫ్ హర్షం వ్యక్తం చేసిందని ఆ సంఘ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ.రాజగోపాల్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

విరివిగా మొక్కలు నాటాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకంలో భాగంగా పట్టణంలోని శశి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రధాన రహదారుల వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కమిషనర్ ఏసుబాబు, విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

పెంటపాడు, న్యూస్‌టుడే : ఎన్డీయే ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాకారమవుతుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన రాచర్లలో జరిగిన పల్లె పండగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పెద్దఎత్తున రోడ్లు, డ్రెయిన్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తాగునీటి చెరువులను సుందరీకరించి రక్షిత నీరును ప్రజలకు అందిస్తామన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన భూముల రీసర్వేపై నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. రీసర్వేలో భూ సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, సర్పంచి వాకా వెంకటదుర్గా భవానీ, కూటమి నాయకులు బేతిన గిరిధర్, పాలూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బాలాజీ వెంకటరమణ, తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన విలువలు పెంచేలా పనిచేస్తా : తాడేపల్లిగూడెం అర్బన్ : జనసేన పార్టీ విలువలు పెంచే విధంగా పనిచేస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి అన్నారు. హైదరాబాదుకు చెందిన జనసేన రాష్ట్ర బృందం శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో భారీ విజయంలో తనకు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి : డీఎస్పీ



మాట్లాడుతున్న విశ్వనాథ్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించడంపై అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని డీఎస్పీ డి. విశ్వనాథ్ సూచించారు. స్థానిక మాగంటి కల్యాణ మండపంలో శనివారం గ్రామ, వార్డు సంరక్షణ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ను సందర్శించిన ఐజీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఐజీ అశోక్‌కుమార్ శనివారం సాయంత్రం అత్తిలి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులకు సూచనలు చేశారు. కేసుల వెంటనే పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఎస్సై ప్రేమరాజు, ఎస్సై వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం: విజేతలతో ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మం, ఉపాధ్యాయులు



తణుకు: పాఠశాల డైరెక్టర్లతో విజేతలు

వెల్లి విరిసిన ప్రతిభ

'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పాతూరులోని సంజీవనగర్ పురపాలకోన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. 'చరవాణి వినియోగంతో లాభాలున్నాయా.. నష్టాలున్నాయా.. మీకు ఎదురైన అనుభవాలు' అన్న అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వి.దినేష్ కార్తిక్, టి.సూర్యహసిని, కె.నంద కిశోర్‌కు ప్రధానోపాధ్యాయుడు పి.బ్రహ్మం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వ్యాస రచన పోటీలు దోహదపడతాయని పాఠశాల డైరెక్టర్లు బసవ రామకృష్ణ, బాబు యాంటోనిలు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శ కాన్వెంట్ ఆంగ్ల పాఠశాలలో శనివారం అంతర్జాలంతో లాభనష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమం ప్రభావం అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులు సిహెచ్ కార్తిక, బి.అఖిల్ నాగవెంకట్, కె.శ్రీదేవి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్లు రామకృష్ణ, బాబు యాంటోనిలు బహుమతులను అందజేశారు.

అసైన్డ్‌భూములను పేదలకు పంచాలి

బంగారుగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: అన్యాక్రాంతమైన ప్రభుత్వ అసైన్డ్‌భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని సీపీఎం బంగారుగూడెం గ్రామ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ గ్రామ సభను శంకవరపు మహాలక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముందుగా సీపీఎం జెండాను ఆవిష్కరించారు. మండల కన్వీనర్ పాలుపూరి సత్యనారాయణ, నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. అనంతరం నూతన కార్యదర్శిగా సిద్దాబత్తుల నాగేశ్వరరావుని ఎన్నుకున్నారు.

చిన్నారులపై 'వాత్సల్యం'

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : చిన్నారులకు ఆనంద, ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో కేంద్రం 'మిషన్ వాత్సల్య' పథకాన్ని తెరపైకి తెచ్చింది. తల్లిదండ్రులను కోల్పోయి నిస్సహాయులైన చిన్నారులకు ఈ పథకం ద్వారా నెలవారీ ఆర్థిక సాయం అందిస్తారు. 2022లో ఈ పథకాన్ని ప్రకటించి అమలుకు ఆదేశాలు ఇవ్వగా గత వైకాపా పాలకుల అలసత్వంతో నిర్వీర్యం చేసింది. తద్వారా ఎంతో మంది చిన్నారులకు ఈ పథకం వర్తించకుండా పోయింది. ప్రస్తుతం అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం దీనిపై పూర్తి స్థాయి దృష్టి సారించారు. గత ప్రభుత్వంలో ఎంపికైన అర్హత ఉన్న వారందరికీ ఎన్డీయే ప్రభుత్వం సాయం అందించింది.



తణుకు: అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎంపిక ప్రాజెక్టుల పరిధిలోనే..

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో దరఖాస్తులు స్వీకరించారు. వీటిని జిల్లా కార్యాలయానికి పంపిస్తారు. వివిధ దశల్లో పరిశీలన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. దరఖాస్తు చేయడంలో లోపాలు, సరైన పత్రాలు సమర్పించకపోవడం వంటి కారణాలతో పలువురు చిన్నారులు ఈ పథకానికి దూరమయ్యారు.

ప్రాజెక్టు	దరఖాస్తులు	అర్హులు
తణుకు	1239	71
పెనుమంట్ర	1174	49
పాలకొల్లు	1149	68

☛ ఎంపికైన వారికి నెలకు రూ.4 వేల చొప్పున చెల్లిస్తారు. తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన, తల్లీ లేదా తండ్రిని పోగొట్టుకున్న 18 ఏళ్ల లోపు చిన్నారులకు ఈ సాయం అందిస్తారు. తొలి విడతలో 2023 ఏప్రిల్ నుంచి 2023 జులై వరకు ఆరు నెలలకు సంబంధించి చిన్నారుల ఖాతాల్లో రూ.24 వేలు చొప్పున జమ చేశారు.

"జిల్లాలో ఏడు ప్రాజెక్టులలో గత ఏడాదిలో ఎంపిక చేసిన 350 మంది చిన్నారుల ఖాతాలకు సంబంధించి సొమ్ము జమ చేశాం. ప్రస్తుత ఏడాదిలో 392 మంది చిన్నారులను ఎంపిక చేశాం" అని చిన్నారుల రక్షణ అధికారి రాజేశ్ అన్నారు.

ఘనంగా తెలుగు సాహితీ కళాజాత

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సాహిత్య సామాజిక సేవా సంస్థ 24 గంటల పాటు సాహిత్య కార్యక్రమాలతో రికార్డులు నెలకొల్పేందుకు కళాజాత కార్యక్రమాన్ని స్థానిక బుద్దాల కన్వెన్షన్ హాలులో శనివారం నిర్వహించింది. ముఖ్య అతిథి సంస్థ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ ప్రారంభించారు. అనంతరం పుర వీధుల్లో కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. కవితా ఆవృతాలు, పలు నాటికలు, పుస్తకావిష్కరణలు వంటి కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహించారు. కళావేదిక కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు, సభ్యులు

భార్య కనిపించడం లేదంటూ ఫిర్యాదు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తన భార్య కనిపించడం లేదంటూ బల్లిపాడుకు చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4న బయటకు వెళ్లిన తన భార్య తిరిగి ఇంటికి రాలేదని, అప్పటి నుంచి వెతికినా ఆచూకీ లభ్యం కాలేదంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు.

రీసర్వే లోపాల సవరణకు గ్రామ సభలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గతంలో జరిగిన భూముల రీసర్వే లోపాల సవరణలు, వ్యవసాయ భూముల హెచ్చుతగ్గుల సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు దశిక వంశీ తెలిపారు. శనివారం కంచుమర్రు, స్కిన్నెరపురం గ్రామాల్లో సభలు నిర్వహించారు. కంచుమర్రులో 31, స్కిన్నెరపురంలో 27 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఎక్కువ శాతం మ్యుటేషన్, విస్తీర్ణంలో వ్యత్యాసం తదితర సమస్యలపై దరఖాస్తులు అందినట్లు తహసీల్దారు వెల్లడించారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న దశిక వంశీ తదితరులు

తణుకు గ్రామీణం : భూ రీసర్వేలో ఎదురైన సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు సదవకాశమని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇరగవరం తహసీల్దారు సుందరరాజు పేర్కొన్నారు. ఇరగవరం మండలం గోటేరు, కె.ఇల్లిందలపర్రు గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామ సదస్సుల్లో ఆయన మాట్లాడారు. భూసమస్యలు పరిష్కరించాలని 18 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి : సీపీఎం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: పెరిగిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇరగవరం మండలం రేలంగిలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాయకులు సత్యనారాయణ, నాగబాబు, మహాలక్ష్మి, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజు చెల్లించేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అక్షయ సుముఖి శ్రీహ్లాదినికి తణుకు మానవత సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్ వద్ద శనివారం రూ.15 వేలు చెక్కును అందజేశారు. కఠారి శారదాదేవి అధ్యక్షత వహించారు. జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ రాంబాబు, ఉపాధ్యక్షులు రాజరాజేశ్వరరావు, సిద్ధార్థ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నెల్సన్ మృతికి సంతాపం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ఖండవల్లి నెల్సన్(58) శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక కళాశాలలో ప్రిన్సిపల్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు సెలవు ప్రకటించి నెల్సన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని విరమించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: గృహ, వాణిజ్య సముదాయాలకు స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని విరమించుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్తు డివిజన్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన సర్దుబాటు పేరిట ప్రజలకు వేస్తున్న భారాలను వెంటనే రద్దు చేయాలని కోరారు.

మోసాలకు పాల్పడిన నిందితుడి అరెస్టు

నాలుగేళ్ల జైలుశిక్ష తర్వాత కొత్త అవతారం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాత చోరీ కేసుల్లో నాలుగేళ్ల పాటు జైలులో ఉండి పది నెలల కిందట విడుదలైతాను ఓ డాక్టర్‌ను అంటూ కొత్త అవతారం ఎత్తి.. దుకాణదారులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న నిందితుడిని గన్నవరం పోలీసులు పట్టుకున్నారు. అతడిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 20 చోరీ కేసుల్లో ముద్దాయిగా ఉన్నట్లు గన్నవరం పోలీసులు గుర్తించారు. ఎస్సై శివప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. తణుకు మండలం పైడిపర్రుకు చెందిన ఇమ్మడి శివగణేష్, గన్నవరంలో డోర్ డెలివరీని అడ్డం పెట్టుకొని సరుకుల కొనుగోలు అనంతరం నగదు చెల్లించకుండా ఉడాయించేందుకు యత్నించాడు. దీనిపై ఇటీవల గన్నవరంలో సుమారు రూ.పదిహేను వేల సరకులు ఆర్డర్ ఇచ్చి బెదిరించి వాటిని తీసుకునేందుకు ప్రయత్నించాడంటూ శ్రీకుసుమ హరనాథ ట్రేడర్స్ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసును విచారిస్తుండగా అతని మోసాలు వెలుగులోకి వచ్చాయని, గతంలో గాంధీబొమ్మ కూడలిలోని మొబైల్ దుకాణంలో కొన్ని చరవాణిలు కొనుగోలు చేసి పరారైనట్లు గుర్తించామన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితుడు శివగణేష్‌ను కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. దీంతో గన్నవరం సబ్‌జైలుకు ముద్దాయిని తరలించినట్లు ఎస్సై శనివారం వెల్లడించారు.